# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

## మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య



ప్రభుత్వ విద్యా సంస్థల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య అధికారులను ఆదేశించారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం సోమనపల్లిలో కొనసాగుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను డీఈఈ, ఈడబ్ల్యూఐడీసీ, ఎంపీడీఓ, ఎంపీఓలతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, అందుకు అనుగుణంగా నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

## పాలనలో వైఫల్యంతోనే బీఆర్ఎస్‌కు మూడో స్థానం



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 15 ఆగస్టు 2026
పేజీలు : 8



# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం





మారుమూల గ్రామీణ ప్రాం తాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం లోజిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటిడిఎ పీవో మంద మక రందుతో కలిసి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పర్యటించారు. పిట్టబొంగరం గ్రామంలో పలు అబివృద్ధి ప నులను ప్రారంభించా రు.ఇం దిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం చేశారు. కలెక్టర్, పీవోతో కలిసి టెంకాయ కొట్టి రిబ్బన్ కట్ చేశారు. లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. రూ 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించా రు. సర్పంచ్ ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# వైద్య కళాశాల పనులపై పర్యవేక్షణ కరువు!



కాంట్రాక్టర్ రాక.. సూపర్‌వైజర్ ఇష్టారాజ్యం

అంకుశాపూర్ సర్పంచ్ టేకం గంగారం ఆవేదన



వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలంటే రైతు లు సాంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శుక్రవారం ఇంద్ర వెల్లి మండలం శంకర్‌గూడ గ్రామంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు నిర్వహిం చిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతోనే రైతులకు

# దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

# పాలనలో వైఫల్యంతోనే బీఆర్ఎస్‌కు మూడో స్థానం

**బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి**

**మంచిర్యాల, 14, ఆగస్టు (ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ నాయకులు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వీరబెల్లి, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్‌పై చేసిన ఆరోపణలను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి తీవ్రంగా ఖండించారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు అవగాహన రాహిత్యంతో బీజేపీపై అనాలోచిత, తప్పుడు వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. బీజేపీ క్రమశిక్షణ, సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే పార్టీ అని పేర్కొన్నారు. అభివృద్ధిపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, బీఆర్ఎస్ హయాంలో మంచిర్యాలలో జరిగిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు తెలుసన్నారు. అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న బీఆర్ఎస్‌ను గత ఎన్నికల్లో ప్రజలు మూడో స్థానానికి ఎందుకు పరిమితం చేశారో ఆ పార్టీ నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. మాతా శిశు ఆసుపత్రి విషయంలో ఇప్పటికీ గర్భిణులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కృష్ణమూర్తి విమర్శించారు. మంచిర్యాల కూగలిలోని ఐలాండ్స్‌ను ఎందుకు తొలగించాల్సి వచ్చిందో ప్రజలకు తెలుసన్నారు. ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ నాయకులు కొంతకాలం ప్రజలకు దూరంగా ఉన్నారని, కానీ రఘునాథ్ వీరబెల్లి గెలుపోటములను సహజంగా తీసుకుని అధికారం ఉన్నా లేకున్నా ప్రజల సమస్యలపై పోరాడుతున్నారని తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉంటూ వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు .పార్టీలకతీతంగా ప్రజలకు అండగా నిలిచే రఘునాథ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.



బీజేపీలో పదవులు కుటుంబ వారసత్వం ద్వారా రావని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన వారికి అంచెలంచెలుగా బాధ్యతలు లభిస్తాయని అన్నారు. జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ చిన్ననాటి నుంచే బీజేపీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ ఎదిగారన్నారు .బీఆర్ఎస్ నాయకులు ఎక్కడ చర్చకు పిలిచినా తాము సిద్ధంగా ఉన్నామని కృష్ణమూర్తి స్పష్టం చేశారు. భవిష్యత్తులో అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన విధంగా స్పందించాల్సి వస్తుందని హెచ్చరించారు. హిందుత్వంతో పాటు దేశ ఐక్యత, సమాజంలోని అన్ని వర్గాలను ఒకతాటిపైకి తీసుకురావడమే బీజేపీ లక్ష్యమని తెలిపారు. సమావేశంలో బీజేపీ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ వివిధ జోన్ల అధ్యక్షులు అమీరిశెట్టి రాజ్‌కుమార్, రంగ శ్రీశైలం, సత్రం రమేష్, బొట్ల సత్యం, సామి రెడ్డి, నేరడికొండ శ్రీనివాస్, బింగి సత్యనారాయణ, చిరంజీవి, నల్లపు రమేష్, శ్రీకాంత్, ఆడెపు రాజబాబు, ఠాకూర్ సింగ్, రాజబాబు, తరుణ్ సింగ్, తోటి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిగ్రస్తుల్లో రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్

## క్షయ వ్యాధిగ్రస్తులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పోషకాహార కిట్ల పంపిణీ

**మంచిర్యాల, 14, ఆగస్టు (ప్రజాజ్యోతి):** క్షయ వ్యాధిగ్రస్తుల్లో రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ కోరారు. శుక్రవారం భగత్‌సింగ్‌నగర్‌లోని మంచిర్యాల లైన్స్ క్లబ్ ఆడిటోరియంలో మంచిర్యాల లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంచిర్యాల మండలానికి చెందిన 25 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి, నమోదు చేసి, వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. మందులతో పాటు మంచి పోషకాహారం తీసుకోవడం వల్ల వ్యాధిగ్రస్తుల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని, ఇతర అనారోగ్య సమస్యలు రాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు . క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహారం కోసం ప్రభుత్వం ప్రతినెలా రూ.1,000 ఆర్థిక సహాయం అందజేస్తోందని తెలిపారు. అదే విధంగా ఎన్జీవోలు, స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారంతో పోషకాహార కిట్లను అందజేస్తున్నామని పేర్కొన్నారు. మందులు క్రమం తప్పకుండా తీసుకోవడంతో పాటు పోషకాహారం, వైద్యుల సూచనలు, ఆరోగ్యంపై అవగాహన పాటించడం ద్వారా క్షయ వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని అన్నారు. జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలు, దాతలు క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహారం అందించేందుకు ముందుకు రావాలని డీఎంహెచ్ఓ



కోరారు. సమాజంలోని ప్రతి ఒక్కరి సహకారంతో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేయవచ్చని తెలిపారు. మంచిర్యాల లైన్స్ క్లబ్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 25 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను సిద్ధం చేసి అందించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ సభ్యులందరికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. మంచిర్యాల లైన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో పోషకాహార కిట్లను సిద్ధం చేసి వ్యాధిగ్రస్తులకు అందజేశారు. క్షయ వ్యాధిగ్రస్తుల ఆరోగ్య పరిరక్షణకు తమ వంతు సహకారం అందిస్తామని లైన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్కా వెంకటేశ్వర్, సీహెచ్ఓలు నాందేవ్, శ్రీనివాస్, అల్లాడి శ్రీనివాస్, క్షయ వ్యాధి సమన్వయకర్త సురేందర్, సాయిరెడ్డి, ఎస్టీఎస్‌లు, లైన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి

**పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా**



**మంచిర్యాల, 14, ఆగస్టు (ప్రజాజ్యోతి):** పోలీసు శాఖలో అప్ప గించిన బాధ్యతలను అధికారులు సమర్థవంతంగా, నిబద్ధతతో నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఏఆర్ ఎస్ఐలుగా పదోన్నతి పొందిన టీ. మోహన్, ఎస్. సత్తయ్యలు శుక్రవారం పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ వారి భుజాలపై పదోన్నతి చిహ్నాలను అలంకరించి అభినందనలు తెలిపారు. పదోన్నతి అనేది మరింత బాధ్యతతో కూడిన అవకాశమని పేర్కొన్నారు. విధుల్లో ఎల్లప్పుడూ నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేస్తూ పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ఉన్నతాధికారుల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా విధులు నిర్వహించాలని కమిషనర్ తెలిపారు. పదోన్నతి పొందిన అధి కారులు తమ బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీలు ప్రతాప్, రమేష్, ఆర్ఐలు దామోదర్, రమేష్, ఆర్ఎస్ఐ పోచలింగం, సీసీ హరీష్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం ముందు సత్యాగ్రహ దీక్ష

**...మందమర్రి మండలం అదిల్ పేట్ గ్రామంలో హల్ద్వానీ ఘటనకు వ్యతిరేకంగా నిరసన**



మందమర్రి టౌన్ ఆగస్టు 14 ప్రజా జ్యోతి హల్ద్వానీ ఘటన కు వ్యతిరేకంగా టీపీసీసీ ఆదేశా ల మేరకు చెన్నూరు నియోజకవర్గంలోని మందమర్రి మండలం అదిల్ పేట గ్రామంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలు పాదయాత్ర నిర్వహించి, అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ముందు సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా హల్ద్వానీలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పాల్గొన్న కార్యక్రమం జరిగిన ప్రదేశంలో "శు ద్ధీకరణ" పేరుతో నిర్వహించిన చర్యను కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా ఖండించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన సమానత్వం, సామాజిక న్యాయం, మానవ గౌరవం వంటి రాజ్యాంగ విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పోరాడుతుందని డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి తెలిపారు.మల్లికార్జున్ ఖర్గేకి సంఘీభావంగా, వివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ విగ్రహం ముందు సత్యాగ్రహ దీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్ అదిల్ పేట్ పొన్నారం వెంకటాపూర్ మామిడిగట్టు చిర్రకుంట గ్రామాల సర్పంచ్ లు మండల కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ప్రజావాణిని సమర్థవంతంగా నిర్వహించాలి

## జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్



**మంచిర్యాల, 14, ఆగస్టు (ప్రజాజ్యోతి):** ఈనెల 17వ తేదీ నుంచి ప్రారంభం కానున్న మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి పర్యవేక్షకులు శ్రావణ్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్, హెచ్‌హెచ్‌ఆర్‌పీ సుమన్‌లతో కలిసి జూనియర్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ.. మండల స్థాయిలో ప్రజల నుంచి సమస్యలు, ఫిర్యాదులను స్వీకరించి, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి సంబంధిత శాఖలకు పంపించాలని సూచించారు. ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజావాణిలో డేటా ఎంట్రీ, ఫిర్యాదుల నమోదు, రసీదు జారీ, వివరాల నమోదు తదితర సాంకేతిక అంశాలపై సిబ్బందికి శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 17 నుంచి పాఠశాలల తనిఖీలు

## విద్యార్థుల అభ్యసన ఫలితాల మెరుగుదలే ప్రధాన లక్ష్యం

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య



**మంచిర్యాల, 14, ఆగస్టు (ప్రజాజ్యోతి):** ఈ నెల 17వ తేదీ నుంచి మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా పాఠశాలల తనిఖీలు నిర్వహించనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య తెలిపారు. గురువారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాఠశాలల తనిఖీ బృందాల సన్నాహక సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనిఖీ బృంద సభ్యులు పాఠశాలలను సందర్శించి అన్ని విద్యా సంబంధిత అంశాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. ముఖ్యంగా బోధన--అభ్యసన ప్రక్రియ, విద్యార్థుల అభ్యసన ఫలితాలు, పాఠ్య ప్రణాళికలు, బోధనా పద్ధతులు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. పాఠశాలల సందర్శన సమయంలో గుర్తించిన లోపాలు, అంతరాలను అకడమిక్ గైడెన్స్ రిజిస్టర్‌లో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. వాటిని అధిగమించేందుకు అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తూ విద్యా ప్రమాణాల మెరుగుదలకు తనిఖీ బృందాలు తోడ్పడాలని అన్నారు. ప్రతి తనిఖీ బృంద సభ్యుడు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పాఠశాలలకు సహాయక దృక్పథంతో అకడమిక్ మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచడమే పాఠశాలల తనిఖీల ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా క్వాలిటీ కో-ఆర్డినేటర్ జంబోజు సత్తయ్య, జిల్లా ప్లానింగ్ కో-ఆర్డినేటర్ ఎం.భరత్ కుమార్, జిల్లా జెండర్ అండ్ ఈక్విటీ కో-ఆర్డినేటర్ విజయలక్ష్మి, రూమ్ టు రీడ్ డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ మధు, తనిఖీ బృంద సభ్యులు పాల్గొన్నారు.

# దివాకర్ రావు జన్మదినం సందర్భంగా చిన్నారులకు గొడుగుల పంపిణీ



**మంచిర్యాల, 14, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని ముందస్తుగా శుక్రవారం సింగపూర్ మాజీ సర్పంచ్ మల్లెత్తుల రాజేంద్రపాణి, మాజీ ఎంపీటీసీ లాట్కూరి రాజలింగు ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆర్‌కే సిక్స్ వన్-టూ (సింగపూర్-టూ) పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారులకు గొడుగులను పంపిణీ చేశారు. చిన్నారుల అవసరాలను గుర్తించి గొడుగులు అందించడం అభినందనీయమని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్, టీఆర్‌ఎస్‌ఎంవి ఉపాధ్యక్షుడు రేగేడ్ల ఉపేందర్, భవాని శ్రీను, యువ నాయకులు సందినేని సతీష్ యాదవ్, ఏడో వార్డు మాజీ కౌన్సిలర్ పూదరి కుమార్, ఏడో వార్డు అధ్యక్షుడు గోపతి తిరుపతి, ఎనిమిదో వార్డు అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, నరేష్, రమేష్, దాసరి మధు, అఖిల్, చిన్న, సురేష్, మహేష్, మల్లయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు రూ.25 లక్షలు.. కార్మికులకు రూ.8 లక్షలేనా....?

## రిటైర్డ్ కార్మికులకు వైద్య పరిమితిని పెంచాలి

### సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్




**మంచిర్యాల, 14, ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి రిటైర్డ్ అధికారులకు, రిటైర్డ్ కార్మికులకు వైద్య సౌకర్యాల్లో ఉన్న వ్యత్యాసాలను తొలగించి సమాన వైద్య ప్రయోజనాలు కల్పించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్ డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని కౌక్రముల సుప్రభాత్ టౌన్‌షిప్‌లో శుక్రవారం జరిగిన అసోసియేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్‌మెంట్ మెడికేర్ స్కీం కింద రిటైర్డ్ అధికారులకు రూ.25 లక్షల వరకు వైద్య సౌకర్యం, ఔట్ పేషంట్ వైద్య ఖర్చుల కోసం సంవత్సరానికి రూ.36 వేల వరకు ప్రయోజనం కల్పిస్తున్నారని వేణుమాధవ్ తెలిపారు. అదే సమయంలో రిటైర్డ్ కార్మికులకు కేవలం రూ.8 లక్షల వరకు మాత్రమే వైద్య పరిమితి ఉండటం సమానత్వం, న్యాయంపై ప్రశ్నలు తలెత్తేలా చేస్తోందన్నారు. పదవీ విరమణ అనంతరం వృద్ధాప్యంలో వైద్య అవసరాలు ఉద్యోగ హోదాను బట్టి మారవని ఆయన అన్నారు. ప్రతిరోజూ ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు, వైద్యుల సంప్రదింపులు, మందులు, రక్త పరీక్షలు, స్కానింగ్‌లు, ఇతర డయాగ్నస్టిక్ పరీక్షలకు అయ్యే ఖర్చులు రిటైర్డ్ కార్మికులకు భారంగా మారుతున్నాయని తెలిపారు. గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్, కిడ్నీ, న్యూరో, ఆర్థోపెడిక్ వంటి తీవ్రమైన అనారోగ్యాలకు ప్రస్తుత పరిస్థితుల్లో భారీగా ఖర్చవుతున్నందున రూ.8 లక్షల వైద్య పరిమితి సరిపోదని వేణుమాధవ్ అన్నారు. వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న సమయంలో వైద్య ఖర్చులు కూడా పెరుగుతున్నాయని, దీంతో రిటైర్డ్ కార్మికులు ఆర్థిక ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. సింగరేణి సొంత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలన్నారు . 2025 మార్చి 7న జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో ఇచ్చిన హామీ మేరకు హైదరాబాద్‌లో సింగరేణి ఆధ్వర్యంలో అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని వేణుమాధవ్ డిమాండ్ చేశారు. రిటైర్డ్ కార్మికులు, వారి జీవిత భాగస్వాములు, నిబంధనల ప్రకారం అర్హులైన కుటుంబ సభ్యులకు సమగ్ర వైద్య సేవలు అందించాలని కోరారు. కార్పొరేట్ ఆసుపత్రులకు భారీ మొత్తాలు చెల్లించడం కంటే సింగరేణి సంస్థ తన సొంత వైద్య మౌలిక వసతులను బలోపేతం చేయాలని సూచించారు. ఔట్ పేషంట్ ఖర్చులకు ప్రత్యేకంగా నగదు సౌకర్యం కల్పించడంతో పాటు మందులు, వైద్య పరీక్షలు, అత్యవసర చికిత్సలు, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను కలుపుకొని సమగ్ర ఉచిత వైద్య పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య, సత్యనారాయణ, ఎస్. లక్ష్మీనారాయణ, ఎ. ప్రభాకర్, ఎం. రాజనర్సు, టి. శ్రీనివాస్ తదితర సింగరేణి విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎన్నికల మేనిఫెస్టోలోని బీసీ హామీలను అమలు చేయాలి

## బీసీ హక్కుల కోసం సైకిల్ యాత్ర

**మంచిర్యాల, 14, ఆగస్టు (ప్రజాజ్యోతి):** ఎన్నికల మేనిఫెస్టోలో బీసీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం సైకిల్ యాత్ర నిర్వహించారు. మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తా నుంచి హాజీపూర్ మండల కేంద్రం వరకు ఈ సైకిల్ యాత్ర కొనసాగింది. కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని నిరసనగా ఈ యాత్ర చేపట్టినట్లు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో నిర్వహించిన బీసీ డిక్లరేషన్ సభలో బీసీలకు అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు అవుతున్నా వాటిలో ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడంతో పాటు వాటిని ఏ, బీ, సీ, డీ గ్రూపులుగా వర్గీకరిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఆ హామీని విస్మరించిందన్నారు. అలాగే తొలి అసెంబ్లీ సమావేశంలోనే చట్టబద్ధతతో కూడిన మహాత్మా జ్యోతిరావు పూలే పేరుతో బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటు చేస్తామని, ప్రభుత్వ సివిల్ కాంట్రాక్టులు, మెయింటెనెన్స్ పనుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని, బీసీ విద్యార్థుల ఉన్నత విద్య కోసం ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ.10 లక్షల వరకు రుణాలు అందిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నారని గుర్తుచేశారు. బీసీ ఫెడరేషన్లు, కార్పొరేషన్ల కింద నమోదైన ప్రతి సొసైటీకి ఎన్నికలు నిర్వహించడంతో పాటు రూ.10 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తామని, అన్ని జిల్లా కేంద్రాల్లో రూ.50 కోట్లతో బీసీ భవనాలు నిర్మించి అందులో లైబ్రరీ, స్టడీ సర్కిల్, ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేస్తామని,



ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని, బీసీల సంక్షేమానికి ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెడతామని కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీల అమలుపై ప్రభుత్వం ఎలాంటి చొరవ చూపడం లేదని విమర్శించారు. కేవలం అధికారంలోకి రావడానికే బీసీల అంశాలను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చిందనే భావన బీసీ సమాజంలో ఏర్పడుతోందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి బీసీలకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ అంశాలను బీసీ సమాజం దృష్టికి విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీ సమాజం ముందు దోషిగా నిలబెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా మాజీ అధ్యక్షులు, ప్రజావాణి సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మహేష్ వర్మ, జిల్లా నాయకులు పడాల శివతేజ, భీమిని రమేష్, మహమ్మద్ లతీఫ్, తెలంగాణ బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మంచర్ల సదానందం, రజక సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు తంగళ్లపెల్లి బాపు, బీసీ నాయకులు సూరయ్య, వేముల కిరణ్, కీర్తి బిక్షపతి, న్యాయవాది కొట్టె నటేశ్వర్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ పతాకం రెపరెపలాడాలి

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**మంచిర్యాల, 14, ఆగస్టు (ప్రజాజ్యోతి):** హాజీపూర్ మండలంలోని నాగారం గ్రామంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకులు మున్నా రాజా సిసోడియా, తుల మధుసూదన్‌రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని ఇచ్చిన పిలుపు మేరకు మారుమూల గిరిజన ప్రాంతమైన నాగారం గ్రామంలో గిరిజనుల ఇళ్లపై జాతీయ జెండాలను ఎగురవేయడం ఎంతో సంతోషకరమన్నారు. జాతీయ పతాకాలతో గ్రామానికి వెళ్లిన తమను గిరిజనులు ఆప్యాయంగా పలకరించి, ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందాన్ని కలిగించిందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని వారు అన్నారు. తెలంగాణ ప్రాంతంలోనూ స్వాతంత్ర్య ఉద్యమం, ప్రజా పోరాటాల్లో వీరోచితంగా పోరాడిన కొమురం భీమ్, అనభేరి ప్రభాకర్‌రావు, దొడ్డి కొమురయ్య, బందగి తదితర ఎందరో త్యాగధనుల ప్రాణత్యాగాల ఫలితంగానే నేడు



మనం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో జీవిస్తున్నామని అన్నారు . అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నా రాజా సిసోడియా, తుల మధుసూదన్‌రావు, మేడిపల్లి సత్యం, రాజ్‌కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పంద్రాగస్టు సందర్భంగా మాస్కాపూర్‌లో విద్యార్థుల కాగితంతో త్రివర్ణ టోపీల తయారీ



**ఖానాపూర్ ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)**నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మాస్కాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో జాతీయ స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో విద్యార్థులు ఒక వినూత్న కార్యక్రమాన్ని పంద్రాగస్టు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల తెలుగు అసిస్టెంట్ వెన్నం అంజయ్య ఆర్థిక సహకారంతో సమకూర్చిన వస్తువులతో, ఆయన ఆధ్వర్యంలో 7వ తరగతి (ఏ సెక్షన్) విద్యార్థులు అత్యంత ఆకర్షణీయమైన త్రివర్ణ టోపీలను తయారు చేసి ఆదర్శంగా నిలిచారు పూర్తిగా కాగితంతో రూపొందించిన ఈ టోపీలు జాతీయతను ఉట్టిపడేలా కనిపించాయి ఈ సందర్భంగా తెలుగు పండిట్ వెన్నం అంజయ్య మాట్లాడుతూ, ప్లాస్టిక్ జెండాల వాడకం వల్ల పర్యావరణానికి కలుగుతున్న నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ వినూత్న ఆలోచన చేశామని వివరించారు. కాగితంతో చేసిన టోపీలు పర్యావరణ అనుకూలమైనవి విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందిస్తాయని ఆయన అన్నారుఈ అద్భుతమైన ప్రయోగాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ ఇతర ఉపాధ్యాయ బృందం అభినందించారు. విద్యార్థులలో ఇలాంటి సృజనాత్మక పర్యావరణ స్పృహ పెంపొందించే కార్యక్రమాలు ప్రశంసనీయమని సిబ్బంది పలువురు పేర్కొన్నారు.

## నేరడిగొండలో రహదారిపై పశువుల సంచారం: వాహనదారుల అవస్థలు



**నేరడిగొండ, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండల కేంద్రంలో జాతీయ రహదారి 44 పై పశువుల సంచారం తీవ్ర సమస్యగా మారింది. ప్రతినిత్యం పశువుల యజమానులు తమ పశువులను రోడ్లపైకి వదిలేస్తుండటంతో, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వాహనాలతో ఎప్పుడూ రద్దీగా ఉండే ఈ జాతీయ రహదారిపైకి పశువులు గుంపులుగా రావడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. గత కొన్ని రోజులుగా రోజురోజుకు ప్రమాదాల సంఖ్య పెరుగుతుండటంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పశువుల యజమానులు స్పందించి, పశుగ్రాసం కోసం పశువులను మందలోకి పంపించాలని, రోడ్లపైకి వదలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే సంబంధిత అధికారులు స్పందించి రహదారిపై ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యార్థి టీసీ నిలిపివేయడంపై నిమ్స్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ప్రజాసంఘాల డిమాండ్



**మంచిర్యాల, 14, ఆగస్టు (ప్రజాజ్యోతి):** విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోకుండా ఫీజుల పేరుతో టీసీ, సర్టిఫికెట్లను నిలిపివేయడం దారుణమని, నిమ్స్ కళాశాల యాజమాన్యం మొండి వైఖరిని తీవ్రంగా ఖండించాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. శుక్రవారం నిమ్స్ కళాశాల యాజమాన్యంతో ప్రజాసంఘాల ప్రతినిధులు చర్చించారు. ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ, నిమ్స్ కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసరాజు వ్యవహారశైలి విద్యా వ్యవస్థను వ్యాపారంగా మార్చే విధంగా ఉందని ఆరోపించారు. మొదటి సంవత్సరం పూర్తయిన అనంతరం రెండో సంవత్సరం మరో కళాశాలలో చదివేందుకు వెళ్లాలనుకున్న విద్యార్థి టీసీ కోసం తల్లిదండ్రులతో కలిసి కళాశాల ప్రిన్సిపాల్‌ను పలుమార్లు సంప్రదించినప్పటికీ మూడు నెలలుగా కాలయాపన చేశారని తెలిపారు. చివరకు రెండో సంవత్సరం ఫీజు చెల్లిస్తేనే టీసీ ఇస్తామని చెప్పారని, ఆ తరువాత మొదటి సంవత్సరం మాట్లాడుకున్న ఫీజు కంటే అధికంగా చెల్లించాలని డిమాండ్ చేశారని తెలిపారు ఈ విషయమై విద్యార్థి రెండు రోజుల క్రితం డీఐఈఓను కలవగా, కళాశాల యాజమాన్యానికి డీఐఈఓ నేరుగా ఫోన్ చేసి సాయంత్రంలోగా సర్టిఫికెట్ ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. అయినప్పటికీ శ్రీనివాసరాజు చెబితేనే టీసీ ఇస్తామని, డీఐఈఓ చెప్పినా, కలెక్టర్ ఆదేశించినా టీసీ ఇవ్వబోమంటూ కళాశాల సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని ఆరోపించారు. కళాశాల చైర్మన్‌ను కలిసేందుకు పలుమార్లు ఫోన్ చేసినా స్పందించలేదని, చివరకు కలిసినప్పుడు తనను ఎవరు ఏమీ చేయలేరన్న విధంగా అహంకారపూరితంగా మాట్లాడారని ప్రజాసంఘాల నాయకులు ఆరోపించారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి విషయం వివరించగా, కలెక్టర్ ఆదేశాల మేరకు డీఐఈఓ కళాశాల ప్రిన్సిపాల్‌తో మాట్లాడినట్లు తెలిపారు. విద్యార్థి టీసీని నిలిపివేసే అధికారం ఎవరికీ లేదని, ఫీజుల విషయాన్ని తల్లిదండ్రులతో మాట్లాడుకోవాలే తప్ప విద్యార్థి సర్టిఫికెట్లను ఆపడం సరికాదని డీఐఈఓ స్పష్టం చేసినట్లు ప్రజాసంఘాలు పేర్కొన్నాయి. ఇంటర్మీడియట్ బోర్డు నుంచి వచ్చిన లేఖను కూడా వారికి చదివి వినిపించి, ఆదేశాలను పాటించకపోతే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించినట్లు తెలిపారు. అయితే ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శైలజ విద్యార్థి ప్రాణాలకు సంబంధించిన అంశాన్ని కూడా లెక్కచేయని విధంగా మాట్లాడారని ప్రజాసంఘాల నాయకులు ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఇలాంటి వ్యవహారాలపై ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించాలని వారు డిమాండ్ చేశారు. టీసీ, విద్యా సర్టిఫికెట్లు పొందడం విద్యార్థి హక్కు అని, ఫీజుల బకాయిల పేరుతో విద్యార్థి భవిష్యత్తును అడ్డుకునే హక్కు ఏ విద్యాసంస్థకు లేదని ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. నిమ్స్ యాజమాన్యం, కరస్పాండెంట్ శ్రీనివాసరాజుపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థికి వెంటనే టీసీ, సంబంధిత సర్టిఫికెట్లు అందించి అతని భవిష్యత్తుకు బాటలు వేయాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదని కుమారస్వామి, పౌర హక్కుల సంఘం పూర్వ నాయకులు శ్రీపతి రాజగోపాల్, సర్దార్ సర్వాయి పాపన్న సంఘం రాష్ట్ర కార్యదర్శి సింగం సత్తయ్య, ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి పోషమల్లు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, తెలంగాణ కాంట్రాక్ట్ కార్మికుల మున్సిపల్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దేవి సత్యం, సర్వాయి పాపన్న గౌడ్ గీత కార్మిక సంఘం జిల్లా యువజన అధ్యక్షులు తోడేటి ప్రశాంత్ గౌడ్, పౌర హక్కుల సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోకన్వీనర్ జె. పోషం తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సింగరేణిలో మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల బాదితుల ఆమరణ నిరాహార దీక్షలు



## కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వద్ద ఆమరణ నిరాహార దీక్షకు సీఐటీయూ మద్దతు

**మంచిర్యాల, 14, ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణిలో మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించాలని డిమాండ్ చేస్తూ కొత్తగూడెంలోని సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద ప్రారంభమైన ఆమరణ నిరాహార దీక్షకు సీఐటీయూ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు సీఐటీయూ నాయకులు దీక్షా శిబిరానికి చేరుకుని బాధితులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా విజయగిరి శ్రీనివాస్ (కొత్తగూడెం బ్రాంచ్ సెక్రటరీ), మంద నర్సింహారావు, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు వై. వెంకటేశ్వరరావు, మెండే శ్రీనివాస్, కే. రమేష్‌బాబు, గడాల నర్సింహారావు తదితర నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి మారుపేర్ల బాధితులను పరామర్శించారు. సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, సింగరేణి యాజమాన్యం మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారమయ్యే వరకు బాధితులు వెనక్కి తగ్గబోరని, ఉద్యోగం వచ్చేవరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. "ఉద్యోగం వచ్చుడా.. సచ్చుడా.." అనే నినాదంతో బాధితులు పోరాటాన్ని కొనసాగిస్తున్నారని, ఎవరి ప్రాణాలకు ప్రమాదం కలగకముందే ప్రభుత్వం స్పందించి బాధితులతో చర్చలు జరిపి న్యాయం చేయాలని సీఐటీయూ నాయకులు కోరారు. ఈ ఆమరణ నిరాహార దీక్షకు సింగరేణి మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితుల సంఘం అధ్యక్షుడు లక్కా శ్రావణ్ గౌడ్ నాయకత్వం వహిస్తున్నారు. దీక్షలో దనడా రాజు, కొల్లిపాక అన్వేష్, ఓం ప్రకాష్, సదానందం, షేక్ బాబర్, అశోక్, జక్కు శ్రావణ్, పిట్టల అనిల్ కుమార్, ఆకుల రవి, డిష్ బాబు, గిరి తదితర బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బాధితుల న్యాయపోరాటానికి అన్ని కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజలు మద్దతు ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఆదిలాబాద్‌లో కలెక్టర్ల పేర్లుగా రెండు గ్రామాలు....

గతంలో దివ్యగూడ... ప్రస్తుతం రాజర్షిషా గూడ..

అదిలాబాద్ అంటేనే ఆదివాసుల జిల్లా...

అధికారులు తమ సంక్షేమం కోసం ఏమైనా చేస్తే ఆదివాసులు తమ గుండెల్లో పెట్టుకొని దైవంలా ఆరాధిస్తారు.. అదివారి ప్రత్యేకత..

ఆదిలాబాద్ లో పని చేస్తే ఎప్పటికి ఆదిలాబాద్‌ను మర్చిపోలేరు..




**అదిలాబాద్ టౌన్,ఆగస్టు 14 ( ప్రజా జ్యోతి )**అదిలాబాద్ అంటేనే చుట్టు అడవులు, ఆదివాసులు గల జిల్లా.. ఆదివాసుల మనసు కల్లా కపటం ఎరగని అమాయకులు... వారి సంక్షేమం కోసం అధికారులైనా, నాయకులైన సహకారం చేస్తే వారిని గుండెల్లో పెట్టుకొని దైవంలా కొలుస్తారు. ఆదివాసులలో ఎక్కువగా ఉన్నది నిరుపేదవారే.. గత ఆరు సంవత్సరాల కింద 2019లో అప్పటి కలెక్టర్ దివ్య దేవరాజన్ ఆదివాసుల కోసం అదిలాబాద్ మండలం చించుఘాట్ గ్రామపంచాయతీ పరిధిలో పాత చించు ఘాట్ సమీపంలో ఆదివాసుల కోసం ప్రత్యేక స్థలాన్ని కేటాయించారు. దానికి కృతజ్ఞతగా ఆదివాసులు ఆ గ్రామాన్ని దివ్యగుడా అని నామకరణం చేశారు. 2020లో కలెక్టర్ దివ్య దేవరాజన్ అదిలాబాద్ నుంచి బదిలీ అయిన ఇప్పటికీ ఆదివాసులు వారిని మర్చిపోలేరు. ఇప్పటికీ దైవంలా ఆరాధిస్తారు. తాజాగా గురువారం కలెక్టర్ రాజశ్రీషా అదిలాబాద్ మండలం పిప్పలదరి గ్రామపంచాయతీ దహిగూడలో ఇండ్లు లేని పరిస్థితిని గమనించి కలెక్టర్ 17 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి మంజూరు పత్రాలను అందజేశారు. తాగు నీటితో పాటు మౌలిక సదుపాయాలు కల్పించేల చర్యలు చేపట్టారు. దానికి కృతజ్ఞతగా ఆదివాసులు ఆ గ్రామానికి రాజశ్రీ షా గూడా అని నామకరణం చేశారు. ఇక్కడి ఆదివాసుల సంస్కృతి ఆచారాన్ని , అభిమానాన్ని చూసి కలెక్టర్ రాజశ్రీ షా భావోద్వేగానికి గురి అయి.. అదిలాబాదును ఎప్పటికీ మర్చిపోలేను అని అన్నారు.. పిప్పల్ దరిలో ఇంకా 10 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్టు తెలిపారు.. ఏ సమస్య ఉన్న ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి దానిని పరిష్కరించేలా చేస్తానని అన్నారు.

## బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్



దిలావర్ పూర్ , ఆగస్టు 14,( ప్రజాజ్యోతి ).విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తాసిల్దార్ ఏజాజ్ అహ్మద్ ఖాన్ సూచించారు. శుక్రవారం దిలావర్పూర్ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేశారు . ఈ సందర్భంగా విద్యార్థుల రికార్డులు, నిల్వ ఉన్న ఆహార పదార్థాలను పరిశీలించారు వర్షాకాలం కాబట్టి ఆహారం పైన దోమలు ఈగలు వాలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి తెలిపారు . వసతి గృహంలోని లైటింగ్, కిటికీలకు జాలీలు,నీరు, మరుగుదొడ్లు, వంట సామగ్రి తదితర సౌకర్యాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని, నాణ్యమైన శుభ్రమైన ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు.

## రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆకస్మికంగా తని ఖీ చేసిన ఎమ్మెల్యే





ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 14, (ప్రజా జ్యోతి )ఆదిలాబాద్ లోని రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఎమ్మెల్యే పాయల్ శంకర్ శు క్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ విభా గాలను సందర్శించి, అనంతరం ఆసుపత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతు న్న సేవలపై ఆరా తీశారు. ఈ క్రమంలో ఆస్పత్రిలోని శానిటేషన్ నిర్వహణ సరిగ్గాలే కపోవడంతో సంబంధిత సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఆసు పత్రి పరిశుభ్రతగా ఉండేలా చర్యలు తీసుకోవాలని రిమ్స్ డై రెక్టర్ రాథోడ్ జైసింగ్‌ను ఆదేశించారు. అదేవిధంగా ఆస్పత్రిలో నెల కొన్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పే ర్కొన్నారు.

# మంచిర్యాలలో రెండు నెలల హెచ్ఐవీ/ఎయిడ్స్ అవగాహన ప్రచారం

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆధ్వర్యంలో పోషకాహార కిట్ల పంపిణీ



**మంచిర్యాల, 14, ఆగస్టు (ప్రజాజ్యోతి):** హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు మంచిర్యాల జిల్లాలో రెండు నెలల విస్తృత సమాచార, విద్యా, ప్రచార కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రారంభించింది. ఆగస్టు 12 నుంచి అక్టోబర్ 12 వరకు కొనసాగనున్న ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ హెచ్ఐవీ వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజల్లో స్వీయ ప్రమాద అంచనా, అవగాహన ఎంతో కీలకమన్నారు. ఇందుకోసం నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (నాకో) రూపొందించిన స్వీయ ప్రమాద అంచనా క్యూఆర్ కోడ్ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రధాన బహిరంగ ప్రదేశాల్లో క్యూఆర్ కోడ్‌లను ప్రదర్శించాలని అధికారులను ఆదే శించారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఇంటింటి ప్రచారం చేపట్టనున్నట్లు తెలిపారు. హెచ్ఐవీ/ఎయిడ్స్‌కు సంబంధించిన సందేహాలు, సమస్యలపై గోప్యమైన కౌన్సెలింగ్ పొందేందుకు జాతీయ టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ 1097ను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సేవ 14 భాషల్లో అందుబాటులో ఉందని తెలిపారు. ప్రజలు స్వీయ ప్రమాద అంచనా క్యూఆర్ కోడ్‌ను ఉపయోగించడంతో పాటు, అవసరమైతే సమీపంలోని ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్ (ఐసీటీసీ)లో హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ నరేందర్ రాథోడ్ కోరారు. హెచ్ఐవీపై అపోహలను తొలగించి, వ్యాధి నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, డీఐఎస్‌హెచ్‌ఏ సీపీఎం నీలిమ, సీఎస్ఓ రాజేష్, డీఎండీఓ సంతోష్, టీ--ఐ స్నేహ, పీఎం పవన్, డీపీఓ--ఎన్‌హెచ్ఎం ప్రశాంతి, ఎల్‌డబ్ల్యూఎస్ సూపర్ వైజర్ శ్రీకాంత్, డీపీసీ--టీబీ సరెండర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఓబీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కార్యాచరణ

### ఆర్ఓఆర్ విధానంపై సుదీర్ఘ చర్చ ప్రతి మైన్, డిపార్ట్‌మెంట్‌లో సమస్యలు తెలుసుకుంటాం

### ఎస్ఏపీ రికార్డుల్లో కుల వివరాల తప్పిదాల సవరణకు చర్యలు

### సింగరేణి బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు



**మంచిర్యాల, 14, ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థలో బీసీ, ఓబీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలని సింగరేణి బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పిలుపునిచ్చారు. కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ సీఈఆర్ క్లబ్‌లో శుక్రవారం బీసీ, ఓబీసీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి అసోసి యేషన్ అధ్యక్షుడు అమెరిశెట్టి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నల్లాపురి రమేష్, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియాలో బీసీ, ఓబీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై నాయకులు, కార్యకర్తలు సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా సింగరేణిలో బీసీ, ఓబీసీ కార్మికులకు ఆర్ఓఆర్ (రోస్టర్ ఆఫ్ రిజర్వేషన్) విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరంపై సమావేశంలో చర్చించారు. రిజర్వేషన్ల అమలులో ఎలాంటి లోపాలు, అన్యాయాలు చోటుచేసుకోకుండా నిరంతరం పర్యవేక్షించాలని నాయకులు అన్నారు. అదేవిధంగా పలువురు బీసీ కార్మికుల ఎస్ఏపీ రికార్డుల్లో కుల వివరాలు తప్పుగా నమోదైన అంశం సమావేశం దృష్టికి వచ్చింది. సంబంధిత రికార్డులను పరిశీలించి, అర్హత కలిగిన కార్మికుల కుల వివరాలను నిబంధనల ప్రకారం సరిచేసేలా చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. సింగరేణిలోని వివిధ మైన్స్, డిపార్ట్‌మెంట్లలో బీసీ, ఓబీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. ఉద్యోగ సంబంధిత సమస్యలు, రిజర్వేషన్ల అమలు, కార్మికులకు ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించి, వాటి పరిష్కారం కోసం సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు . కొత్తగూడెం ఏరియాలోని ప్రతి మైన్, ప్రతి డిపార్ట్‌మెంట్‌ను సందర్శించి బీసీ, ఓబీసీ కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకుని, పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని నాయకులు వెల్లడించారు. బీసీ కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు సామాజిక న్యాయం సాధించే దిశగా అసోసియే షన్ నిరంతరం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఓబీసీ నాయకులు గట్టయ్య, సందబోయిన శ్రీనివాస్, మెంగాని అశోక్, రాజాలపూడి సాంబమూర్తి, కమల్, రాజేష్, అవినాష్, అజయ్, భారత్, ఓం ప్రకాష్, గోపాల్, నర్సింగరావు, వల్లాల సాంబమూర్తి, ప్రభాకర్, శ్రీనివాసరావు, రాజేందర్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలి ప్రత్యేక అధికారి ఆర్డిఓ దేవిదాస్ వెల్లడి

సుర్జాపూర్ లో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు



**ఖానాపూర్ ఆగస్టు 14( ప్రజా జ్యోతి )** వాతావరణం కాలుష్యం చేసే ప్లాస్టిక్కు పూర్తిగా నిషేధించి పర్యావరణాన్ని పరి రక్షించాలని ప్రత్యేక అధికారి నిర్మల్ ఆర్డీవో దేవిదాస్ అన్నారు ఖానాపూర్ మండలంలోని సూర్జాపూర్ గ్రామ పంచాయతీలో స్టీల్ బ్యాంకును ఈ సందర్భంగా శుక్రవారం ఖానాపూర్ ఎంపీడీఓ రాథోడ్ రాధా సర్పంచ్ వెంకట రాములు లతో కలిసి స్టీల్ బ్యాంకును ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ ను నిషేధించేందుకు ప్రజలు ఇండ్లల్లో,షాపుల్లో ,బయట మార్కెట్లలో, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ వాడకుండా అలాగే గ్రామాల్లో జరిగే శుభకార్యాల్లో ప్లాస్టిక్ ప్లేట్లకు బదులుగా స్టీల్ ప్లేట్లను ఉపయోగించి ఆరోగ్యాన్ని ప్రకృతిని కాపాడాలని ఆర్డీవో పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పంచాయతీ వార్డు సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగిలిశంకర్, ఆకుల వెంకట్ గౌడ్ వైద్య సిబ్బంది అంగన్వాడి టీచర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా జ్యోతి కథనానికి స్పందించిన జియో అధికారులు





**నేరడిగొండ, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):** మండలంలోని కుమారి గ్రామంలో గత మూడు నెలలుగా జియో మొబైల్ సిగ్నల్స్ సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలు సిగ్నల్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని దుస్థితి నెలకొంది. దీంతో విసిగిపోయిన గ్రామస్తులు బుధవారం టవర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సమస్యను వారు 'ప్రజా జ్యోతి' ప్రతినిధి దృష్టికి తీసుకురావడంతో, ఆయన వెంటనే జియో అధికారులను సంప్రదించి ప్రజల అవస్థలను వివరించారు. సమస్య తెలుసుకున్న జియో అధికారులు తక్షణమే స్పందించారు. వెంటనే టవర్ వద్దకు చేరుకుని పరిశీలించి, అక్కడ పాడైపోయిన పాత రూటర్‌ను తొలగించారు. దాని స్థానంలో కొత్త రూటర్‌ను అమర్చడంతో కుమారి గ్రామంలో సిగ్నల్ సమస్య పూర్తిగా తీరిపోయింది. తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారం అయ్యేలా కృషి చేసిన 'ప్రజా జ్యోతి' పత్రికకు, అలాగే తక్షణమే స్పందించిన జియో అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య





**మంచిర్యాల, 14, ఆగస్టు ( ప్రజా జ్యోతి ):** ప్రభుత్వ విద్యా సంస్థల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య అధికారులను ఆదేశించారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం సోమనపల్లిలో కొనసాగుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను డీఈఈ, ఈడబ్ల్యూఐడీసీ, ఎంపీడీఓ, ఎంపీఓలతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, అందుకు అనుగుణంగా నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పనులలో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం గ్రామంలో పంట కుంట మార్కింగ్ పనులను పరిశీలించి, నిబంధనల ప్రకారం నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.తర్వాత భీమారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, వంటశాల, పారిశుధ్యం, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులు, గుత్తేదారును ఆదేశించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, విద్యాబోధన, వసతి, భోజనం నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.బేస్‌లైన్ టెస్ట్ ఫలితాల ఆధారంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. హాజరు పట్టికలు, నిర్వహణ రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఇంద్రవెల్లి మండలంలో పర్యటించినఖానాపూర్ఎమ్మెల్యే

### పిట్టబొంగరంలో పలు అబివృద్ధి పనులను జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవోతో కలిసి ప్రారంభించిన వెడ్మ బొజ్జు పటేల్





**ఇంద్రవెల్లి, ఆగస్టు 14, (ప్రజాజ్యోతి )**మారుమూల గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోజిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటిడిఎ పీవో మంద మక రందుతో కలిసి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పర్యటించారు. పిట్టబొంగరం గ్రామంలో పలు అబివృద్ధి ప నులను ప్రారంభించారు.ఇం దిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం చేశారు. కలెక్టర్, పీవోతో కలిసి టెంకాయ కొట్టి రిబ్బన్ కట్ చేశారు. లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. రూ 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. సర్పంచ్ ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను తెలుసుకొని అక్కడే ఉన్న వివిధ శాఖల అధికారులను సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుంది అని, ప్రజలంతా ఐక్యతతో ఉంటూ గ్రామ అభివృద్ధిలో అధికారులు, ప్రజా ప్రతినిధులకు స హకరించాలని ఆయన సూచించారు. రేపటి నుండి ప్రా రంభమవు తున్న నూతన



డిజిటల్ రేషన్ కార్డ్స్ పంపిణీ, పెన్షన్లకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి అందిస్తున్న సంక్షేమ పథ కాలను ప్రజలు గుర్తించి ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికులంతా ఏకమై పోరాడాలి

**సత్తుపల్లి, కోయగూడెం గనులను సింగరేణికి కేటాయించాలి**

**టీజీబీకేఎస్ వ్యవస్థాపక కన్వీనర్, అధ్యక్షుడు కెంగర్ల మల్లయ్య**



**మంచిర్యాల, 14, ఆగస్టు (ప్రజాజ్యోతి):** తెలంగాణ బొగ్గుగని కార్మిక సమాఖ్య బాయిబాట కార్యక్రమంలో భాగంగా టీజీబీకేఎస్ వ్యవస్థాపక కన్వీనర్, అధ్యక్షుడు కెంగర్ల మల్లయ్య ఆర్జీ--1 ఏరియాలోని 2 ఇంక్లైన్ గనిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్జీ--1 నాయకుడు దాసరి నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కెంగర్ల మల్లయ్య కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒకప్పుడు బీఐఎఫ్ఆర్‌కు వెళ్లిన సింగరేణి సంస్థను కార్మికులంతా కలిసికట్టుగా పనిచేసి నష్టాల నుంచి లాభాల బాటలోకి తీసుకువచ్చారని అన్నారు. సంస్థ అభివృద్ధిలో కార్మికుల శ్రమ, త్యాగాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు అలాంటి సింగరేణిలో నేడు కార్మికులకు కనీస అవసరాలైన పీపీఈ కిట్లు, పని ముట్లకు సంబంధించిన పరికరాలు కొనుగోలు చేసేందుకు కూడా పైసలు లేవంటూ యాజమాన్యం కాలయాపన చేయడం సరికాదన్నారు. కార్మికుల భద్రతతో ముడిపడిన పీపీఈ కిట్లు, రక్షణ పరికరాలు, పని ముట్లు వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్మికుల కనీస అవసరాలను తీర్చడంలో యాజమాన్యం నిర్లక్ష్యం చేయరాదన్నారు. కార్మికుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా సింగరేణి కార్మికులంతా ఏకమై పోరాడాలని కెంగర్ల మల్లయ్య పిలుపునిచ్చారు. కార్మికుల హక్కులు, సంస్థ భవిష్యత్తు, ఉద్యోగ భద్రత, కనీస సౌకర్యాల కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. సింగరేణి సంస్థకు కొత్త బొగ్గు గనులు కేటాయించే విషయంలో కేంద్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. సత్తుపల్లి ఓసీపీ--3, కోయగూడెం ఓసీపీ--3 గనులను సింగరేణి సంస్థకు కేటాయించాలని కోరారు. సింగరేణికి కొత్త గనులు కేటాయించడం ద్వారా సంస్థ ఉత్పత్తి సామర్థ్యం పెరగడంతో పాటు కార్మికులకు ఉపాధి అవకాశాలు కొనసాగుతాయని అన్నారు. కార్మికుల శ్రమతో నష్టాల నుంచి లాభాల బాటలోకి వచ్చిన సింగరేణిని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, యాజమాన్యంపై ఉందన్నారు. కార్మికుల భద్రత, కనీస అవసరాలు, సంస్థ భవిష్యత్తు అంశాల్లో నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీజీబీకేఎస్ నాయకులు దొడ్డ సతీష్, జక్కుల శంకర్, రేగుల నరేష్, భాస్కర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో మేలు.. రైతులకు అవగాహన



**కెరమెరి ఆగస్టు 14 ప్రజా జ్యోతి** రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని రైతులకు అవగాహన కల్పించారు. కెరమెరి మండలంలోని అగర్వాడ గ్రామ పంచాయతీ సర్పంచ్ రోజ సోనాజీ ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ మేశ్రం రాము మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు ఖర్చులను తగ్గించడంతో పాటు భూసారాన్ని కాపాడుకోవచ్చన్నారు. తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం పరిశోధన శాస్త్రవేత్త సూచనల మేరకు రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయ విధానాలను పాటించాలని సూచించారు. అనంతరం అగర్వాడ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్న రైతుల వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించి, పంటల సాగు విధానాలను తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులు మరింత అవగాహన పెంచుకుని ఆచరణలోకి తీసుకురావాలని కోరారు.

## అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి




**ఆసిఫాబాద్ ఆగష్టు 14 ప్రజా జ్యోతి** సామాజిక న్యాయం, సమానత్వం కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆసిఫాబాద్ సెంటర్ కమిటీ అధ్యక్షుడు మసాదే ప్రశాంత్ పిలుపునిచ్చారు. శుక్రవారం సెంటర్ కమిటీ ప్రధాన కార్యదర్శి దుర్గం ప్రశాంత్, ఉపాధ్యక్షుడు చల్లూర్కార్ వామన్ తో కలిసి తిర్యాణి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో నిర్మిస్తున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించారు.అనంతరం తిర్యాణి ఎస్ఐను శాలువాతో సన్మానించి సేవలను అభినందించారు. అంబేద్కర్ ఆశయాలైన సామాజిక న్యాయం, సమానత్వం, విద్య, స్వేచ్ఛ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు.కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దుర్గం రాజయ్య, ప్రధాన కార్యదర్శి జాడి భూమయ్య, ఉపాధ్యక్షుడు జ్యుమిడి కిష్టయ్య, దుర్గం రమేష్, దుర్గం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రక్తదానం చేసిన కాంగ్రెస్ నేత



**సోనాల ఆగస్టు 14 ( ప్రజాజ్యోతి ):** ఈరోజు అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బ్లడ్ బ్యాంక్ రిమ్స్ ఆస్పత్రిలో భీంరావు పాటిల్ కుటుంబ సభ్యులతో కలిసి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ డిసిసి ఎస్సీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి భీంరావు పాటిల్ మాట్లాడుతూ.. స్వతంత్రం కోసం ఎందరో ప్రాణ త్యాగాలు చేశారని, మనం ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేస్తే స్వతంత్ర సమరయోధులను గుర్తు చేసుకున్నట్టే అని అన్నారు, అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని తెలుసుకొని , ఒకరి రక్తం మరొకరి ప్రాణాలను కాపాడుకోవడమే కాకుండా, వారి ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యులు పాటిల్ మమత రాణి, రాందాస్ పాటిల్, రిమ్స్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించినఎమ్మెల్యే




**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 14, (ప్రజా జ్యోతి )** యువజన సంఘాల సమితి నాయకులు, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులుబాల శంకర్ (చిరు) కుమారుడు వరుణ్ తేజ్ ఇటీవల అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకొని కుటుంబాన్ని శుక్రవారం ఆదిలాబాద్ ఎ మ్మెల్యే పాయల శంకర్ పరా మర్శించి తన ప్రగాఢ సాను భూతి తెలియజేశారు.ఈ వి షాద సమయంలో కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కలగాలని, దివంగత వరుణ్ తేజ్ ఆత్మకు శాంతి చేకూరా లని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పోసన్న, ఉరేగణేష్, లక్ష్మీనారాయణ, నిమ్మల ప్రశాంత్, రమాకాంత్ కాంబ్లే డివిఎంసి సభ్యులు విజయ్ కుమార్, పసికంటి గణేష్, దర్వేష్, ఉత్తేజ్, పాలవీరు పాల్గొన్నారు.

## మాజీ డిసిసిబి చైర్మన్ ను రామర్శించిన ఎమ్మెల్యే




**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 14, (ప్రజా జ్యోతి )** మాజీ డీసీసీబీ చైర్మన్ ము దుపు దామోదర్ రెడ్డి మా తృమూర్తి ముదుపు వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని బాధిత కుటుంబాన్ని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసినివాళు లర్పించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్ర గాఢ సానుభూతి తెలియ జేశారు.

# హల్ద్వానీ ఘటనకు నిరసనగా నిర్మల్ జిల్లా కేంద్రంలో సత్యాగ్రహం పాల్గొన్న నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** హల్ద్వానీ ఘటనను నిరసిస్తూ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కి సంఘీభావంగా ఏఐసీసీ పిలుపు మేరకు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద సత్యాగ్రహం,నిరసన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ హల్ద్వానీలోని రామ్‌లీలా మైదానంలో జరిగిన కాంగ్రెస్ ర్యాలీలో ఖర్గే ప్రసంగింలో,తాను ఏ కులం లేదా మతం పేరు ఎత్తకుండా కేవలం ప్రజల సమస్యల గురించే మాట్లాడారని డిసిసి తెలిపారు.ప్రసంగం ముగిసిన తర్వాత, బీజేపీ అనుబంధ కార్యకర్తలు /వర్గాలు ఆ సభా వేదికపై హవనం నిర్వహించి, 'శుద్ధీకరణ' (ప్యూరిఫికేషన్) పేరుతో వేదికను కడిగి పవిత్రం చేశారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది.పార్లమెంట్ రాజకీయ ప్రతిస్పందనలు రాజ్యసభలో ఖర్గే ఆవేదన తెలిపారని ఈ ఘటనపై పార్లమెంటులో ఖర్గే తీవ్ర ఆవేదన వెడ్మ బొజ్జు గుర్తుచేశారు, ప్రజాస్వామ్యంలో రాజ్యాంగాన్ని ఎలా కాపాడుతున్నారని ప్రశ్నించారు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఖర్గే దళిత నాయకుడు అనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడి పైన అస్పృశ్యతా భావంతోనే ఇలాంటి అవమానకర చర్యలకు పాల్పడ్డారని బిజెపి సంబంధిత సంఘాల పైన తీవ్ర ఆరోపణలు డిసిసి చేశారు .దేశంలో ఇలాంటి ఘటనలకు



తావులేకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉందని,కేంద్ర ప్రభుత్వ పెద్దల సహకారం లేకుంటే వెంటనే బాధ్యుల పైన చర్యలు తీసుకోవాలని డిసిసి అధ్యక్షులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రిఇంద్రకరణ్ రెడ్డి లైబ్రరీ చైర్మెన్ అర్జుమన్,నిర్మల్ మున్సిపల్ కాంగ్రెస్ కౌన్సిలర్లు వైస్ చైర్మన్ అప్పల గణేష్ కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు

# ఆదిలాబాద్ అభివృద్ధిపై ఎమ్మెల్యే మోసపూరిత మాటలు

### మాజీ మంత్రి జోగురామన్న

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 14, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ అభివృద్ధి పై మోసపూరిత మాటలతో ఎ మ్మెల్యే ప్రజలకు చాక్లెట్ ఇస్తున్నారని మాజీ మంత్రి జోగు రామన్న ఎద్దేవా చేశారు. శుక్రవారం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వ హించిన చేరికల కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలోని 20వ వార్డుకు చెందిన బీజేపీ మాజీ కౌన్సిలర్ మేస్త్రం కృష్ణ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మం త్రి జోగు రామన్న ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి అభినందనలు తెలిపారు. అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ యువతకు ఇస్తామని హామీ ఇచ్చిన 5 వేల ఉద్యో గాలపై దృష్టి సారించకుండా కేవలం కాంగ్రెస్ మంత్రుల చుట్టూ చక్కర్లు కొడుతూ కాలయాపన చేయడం సరికాద న్నారు. ఎమ్మెల్యేగా రెండు సంవత్సరాలు గడుస్తున్నా యువతకు హామీ ఇచ్చిన 5 వేల ఉద్యోగాల్లో ఒక్క ఉదోగం కూడా కల్పించ లేదని ఆరోపించారు. పీఎం కిసాన్ యోజన పథకంలో రైతులకు తీవ్ర అన్యాయం జరుగు తోందని, ప్రతి ఏడాది లబ్ధిదారుల సంఖ్య ను గణనీయంగా తగ్గిస్తూ రైతుల ఖా తాల్లో నగదు జమచేయడం మోసమేననివిమర్శించారు. అలాగే డ్వాక్రా మహిళల ఖాతాల్లో




రూ.15 లక్షలు వేస్తా మని చెప్పడం మరో మోస పూరిత హామీ అని ఆరోపిం చారు. ఆదిలాబాద్ సమస్యలపై దృష్టి సారించాల్సిన ఎ మ్మెల్యే కేవలం సొంత పను లపైనే దృష్టి పెడుతూ ప్రజల ను, జిల్లా అభివృద్ధిని విస్మరి స్తున్నారని జోగు రామన్న మండిపడ్డారు. ఎమ్మెల్యే వై ఫల్యాలను గుర్తించిన యువత, బీజేపీ నాయకులు పె ద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అజ య్, అశోక్ స్వామి, పందిరి భూమన్న, కొండ గణేష్, రా మేశ్వర్, దమ్మపాల్, మహేందర్, బట్టు సతీష్, కుమ్రారాజు, బుట్టి శివ, సలీమ్, కిరణ్, దివిటి రాజు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## చామనపల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షూ పంపిణీ

**లక్ష్మణ చాంద, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని చామనపల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున గ్రామ సర్పంచ్ లక్ష్మీ సుదర్శన్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వసతులను కల్పించుకొని పాఠశాలకు వచ్చి చదువులో రాణించాలని విద్యార్థులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, మాజీద్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించిన సిహెచ్ ఓ రాజేశ్వర్



**దిలావర్ పూర్ , ఆగస్టు 14,( ప్రజాజ్యోతి ).** దిలావర్పూర్ గ్రామంలో వైద్య సిబ్బంది ప్రజల రక్త పరీక్షలు నిర్వహించారు సిహెచ్ ఓ రాజేశ్వర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల దృష్ట్యా ఇంటింటికి తిరిగి రక్త నమూనాలను సేకరించినట్లు తెలిపారు జలుబు దగ్గు జ్వరం ఉన్నవారికి మందుల పంపిణీ చేశారు అనంతరం సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు శరీరంలో వ్యాధులనుగుర్తించడానికి, ఆరోగ్య స్థితిని అంచనా వేయడానికి మరియు అవయవాల పనితీరును తెలుసుకోవడానికి రక్తపరీక్షలు చాలా ముఖ్యం అని సి హెచ్ ఓ రాజేశ్వర్ తెలిపారు. సాధారణ అనారోగ్యాల నుండి దీర్ఘకాలిక సమస్యల వరకు ముందుగానే తెలుసుకోవడానికి వైద్యులు రక్త పరీక్షలు చేసి మందులు పంపిణి చేస్తామని తెలిపారు . ఈ రక్త పరీక్షల ద్వారా వ్యాధులను ముందస్తు దశలోనే గుర్తించి శరీరంలో పోషకాలు లేదా విటమిన్ల లోపాలను తెలియజేస్తుంది. కార్యక్రమంలో వైద్య సిబ్బంది అనిత కవిత శోభ గంగమని ఆశలు పాల్గొన్నారు

## ఖర్గే సభ వేదిక శుద్ధీకరణపై కాంగ్రెస్ ఆగ్రహం

**హల్ద్వానీ ఘటనకు నిరసనగా ఆసిఫాబాద్‌లో కాంగ్రెస్ ఆందోళన**



**ఆసిఫాబాద్ ఆగస్టు 14(ప్రజా జ్యోతి)** ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పాల్గొన్న బహిరంగ సభ అనంతరం సభా వేదిక వద్ద 'శుద్ధీకరణ' పేరుతో హోమం నిర్వహించిన ఘటనపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఘటనను ఖండిస్తూ ఆసిఫాబాద్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి అజ్మీర శ్యామ్ నాయక్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అజ్మీర శ్యామ్ నాయక్ మాట్లాడుతూ.. ఖర్గే వేదికపై ఉండటం వల్ల ఆ ప్రదేశం అపవిత్రమైందనే భావనతో శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించడం అత్యంత అభ్యంతరకరమన్నారు. ఇలాంటి చర్యలు సమాజంలో కుల, సామాజిక వివక్షను పెంచడంతో పాటు ప్రజల మధ్య విభజనకు దారితీస్తాయని అన్నారు.సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం, మానవ గౌరవం వంటి రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య భారతదేశంలో కుల వివక్షకు ఎలాంటి తావు లేదని, ప్రతి పౌరుడి గౌరవం, సమానత్వాన్ని కాపాడటం అందరి బాధ్యత అని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మంగ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వైరాగడ్ మారుతి పటేల్, విశ్వనాథ్, టౌన్ ప్రెసిడెంట్ ఇమ్రాన్, ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు రాపర్తి మురళి, వాంకిడి మండల అధ్యక్షుడు మెంగాజీ, సీనియర్ నాయకుడు జక్కన్న, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివాజీ, మండల ఉపాధ్యక్షుడు పెంటు, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు ఉప్పుల క్రిష్ణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 17 నుంచి మండల స్థాయి ప్రజావాణి

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ హరిత



**ఆసిఫాబాద్, ఆగస్టు 14 ప్రజా జ్యోతి** జిల్లాలో ప్రజా సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు ఈ నెల 17వ తేదీ నుంచి మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. హరిత తెలిపారు. శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మండల స్థాయిలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని, అనంతరం సంబంధిత శాఖలకు పంపి త్వరితగతిన పరిష్కరించే చర్యలు తీసుకుంటామని వివరించారు. ఫిర్యాదు చేసిన ప్రతి అర్జీదారుకు రసీదు అందజేస్తామని, దీని ద్వారా ప్రక్రియ పూర్తి పారదర్శకంగా ఉంటుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ కోరారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు.

## సకాలంలో స్పందించిన 108 సిబ్బంది.. తల్లీబిడ్డకు భద్రత



**వాంకిడి, ఆగస్టు 14ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఇందాని గ్రామానికి చెందిన సేండే స్వరూపకు పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన అంబులెన్స్ సిబ్బంది ఆమెను ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించేందుకు బయలుదేరారు. ఆస్పత్రికి వెళ్తుండగా మార్గమధ్యంలో స్వరూపకు నొప్పులు తీవ్రం కావడంతో అంబులెన్స్‌ను పక్కకు నిలిపారు. పరిస్థితిని గమనించిన అత్యవసర వైద్య సాంకేతిక నిపుణుడు ప్రవీణ్ యాదవ్ వెంటనే స్పందించి అంబులెన్స్‌లోనే సురక్షితంగా ప్రసవం చేయించారు. శుక్రవారం తెల్లవారుజామున 3.38 గంటలకు స్వరూప రెండో కాన్పులో మగ శిశువుకు జన్మనిచ్చింది. ప్రస్తుతం తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని 108 అత్యవసర వైద్య సాంకేతిక నిపుణుడు ప్రవీణ్ యాదవ్, అంబులెన్స్ పైలట్ రమేష్ తెలిపారు. అత్యవసర సమయంలో సకాలంలో స్పందించి సురక్షితంగా ప్రసవం చేయించిన 108 సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటున్నాం.. కానీ రోడ్డు ఎక్కడ?

**79 ఏళ్ల స్వాతంత్ర్యంలోనూ మారని మారుమూల ప్రాంతాల దుస్థితి**

**గర్భిణి ఆసుపత్రికి వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిందేనా?**

**హామీలకే పరిమితమైన అభివృద్ధి.. పాలకుల తీరుపై సీపీఎం నేత దుర్గం దినకర్ ఆగ్రహం**



**ఆసిఫాబాద్, ఆగస్టు 14 ప్రజా జ్యోతి** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు పూర్తవుతున్నాయి. ఏటా ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ దేశం సాధించిన ప్రగతిని చాటుకుంటున్నాం. అయితే కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కొన్ని మారుమూల ప్రాంతాల్లో మాత్రం కనీస మౌలిక వసతులు కూడా అందుబాటులో లేకపోవడం అభివృద్ధి తీరుపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది. కనీసం రహదారి సౌకర్యం కూడా లేని ప్రాంతాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులు పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్ విమర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని చెప్పుకుంటున్నప్పటికీ.. జిల్లాలోని మారుమూల గ్రామాల ప్రజలకు మాత్రం కనీస రహదారి సౌకర్యం అందని పరిస్థితి ఉందన్నారు. వర్షాలు కురిసినప్పుడు పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని పేర్కొన్నారు. రోడ్లు బురదమయంగా మారడం, రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడంతో గ్రామీణులు నిత్యావసర పనులకు వెళ్లేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

**గర్భిణి ఆసుపత్రికి వెళ్లాలంటే..?**

అత్యంత ఆందోళన కలిగించే విషయం వైద్య అత్యవసర పరిస్థితుల్లో కనిపిస్తోందని దినకర్ అన్నారు. గర్భిణికి అకస్మాత్తుగా పురిటి నొప్పులు వచ్చినా, అనారోగ్యంతో ఉన్న వ్యక్తిని వెంటనే ఆసుపత్రికి తరలించాల్సి వచ్చినా రహదారి సౌకర్యం లేకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. వాహనం వెళ్లలేని పరిస్థితుల్లో డోలి, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలపై ఆధారపడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.'గర్భిణి ప్రాణాలను కాపాడేందుకు అత్యవసరంగా ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిన సమయంలో కూడా రహదారి కోసం ఎదురుచూడాల్సిందేనా? ప్రజల ప్రాణాల కంటే ముఖ్యమైన సమస్య ఇంకేముంది?' అని ఆయన ప్రశ్నించారు. అత్యవసర వైద్య సేవలకు రహదారి సౌకర్యం ఎంతో కీలకమని, ఈ విషయాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు విస్మరించకూడదని సూచించారు.

**మాటలు కోటలు.. పనులు శూన్యం!**

ఎన్నికల సమయంలో గ్రామాలకు రోడ్లు వేస్తామని, వంతెనలు నిర్మిస్తామని, మారుమూల ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని ప్రజాప్రతినిధులు హామీలు ఇస్తున్నారని దినకర్ విమర్శించారు. ఎన్నికలు ముగిసిన తర్వాత ఆ హామీలను పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదన్నారు. దీంతో ప్రజలు ఏళ్ల తరబడి సమస్యలతోనే జీవించాల్సి వస్తోందని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు చెప్పే మాటలు నీటి మూటలుగా మారకూడదని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. అధికారుల పర్యటనలు, సమీక్ష సమావేశాలతో సమస్యలు పరిష్కారం కావని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

**పాలకుల వైఫల్యమేనా?**

79వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న సమయంలో కూడా ప్రజలు కనీస రహదారి కోసం ఎదురుచూడాల్సి రావడం పాలకుల వైఫల్యమేనని దినకర్ ఆరోపించారు. జిల్లాలో ఏ గ్రామానికి వెళ్లినా రహదారుల పరిస్థితిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కోరారు. ముఖ్యంగా వర్షాకాలంలో రాకపోకలు నిలిచిపోయే ప్రాంతాలను గుర్తించి శాశ్వత పరిష్కారాలు చూపాలని అన్నారు.

**ఇన్‌చార్జి మంత్రి ప్రత్యేక దృష్టి సారించాలి**

జిల్లా ఇన్‌చార్జి మంత్రి, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేసి రహదారుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని దుర్గం దినకర్ కోరారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు సైతం గ్రామాలకు చేరుకునేలా రహదారులను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైన చోట్ల కొత్త రహదారులు, వంతెనలు నిర్మించి, పాడైన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఇకనైనా రాజకీయ హామీలకు స్వస్తి పలికి ప్రజల ప్రాణాలకు, మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. మరోసారి గర్భిణులు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు రహదారి సమస్య కారణంగా ప్రాణాపాయ పరిస్థితుల్లో పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సీపీఎం పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు షూస్ పంపిణీ



**కెరమెరి ఆగస్టు 14 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నీమ్‌గూడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వద్గురే రోజా –సోనాజీ చేతుల మీదుగా విద్యార్థులకు షూస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ పటేల్ నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు మోహర్లే రాజు, ఆత్రం తిరుపతి, వ్యవసాయ ఏఈఓ ఎం.రాము యువజన విభాగం అధ్యక్షుడు సుధాకర్, అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల సంక్షేమం, సౌకర్యాల కోసం ప్రభుత్వం అందిస్తున్న సహకారం అభినందనీయమని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సర్పంచ్, ఉప సర్పంచ్





**కేరమేరి ఆగస్టు 14 ప్రజా జ్యోతి** కేరమేరి మండలంలోని స్వాంగి గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా సంక్షేమం, గ్రామ అభివృద్ధికి సర్పంచ్ కె. విమలబాయి, ఉప సర్పంచ్ సీడం హిరు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని గ్రామస్థులు తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు పేద, నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.ప్రజలకు తాగునీరు, పారిశుధ్యం, వీధుల పరిశుభ్రత, విద్యుత్, రహదారులు తదితర మౌలిక సదుపాయాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని గ్రామస్థులు పేర్కొన్నారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ మెరుగుపరచడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.అలాగే పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ అర్హులు దరఖాస్తు చేసుకునేలా సహకరిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు సర్పంచ్, ఉప సర్పంచ్ కృషి చేస్తున్నారని గ్రామస్థులు అభినందించారు.గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని సర్పంచ్ కె. విమలబాయి, ఉప సర్పంచ్ సీడం హిరు తెలిపారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామన?

# తీరిన తాగునీటి కష్టాలు.. కాలనీవాసులకు ఊరట...

**కేరమేరి, ఆగస్టు 14 ప్రజాజ్యోతి** కేరమేరి మండల కేంద్రంలోని గోయాగౌవ్ గ్రామపంచాయతీ పరిధిలోని రెండో వార్డులో కొన్ని నెలలుగా పనిచేయకుండా ఉన్న బోరింగ్‌కు మరమ్మతులు చేపట్టి పునరుద్ధరించారు. సర్పంచ్ ఆత్రం ఆనందరావు, ఉప సర్పంచ్ మొహర్లే రాందాస్ చొరవతో బోరింగ్ మరమ్మతు పనులు చేపట్టడంతో తిరిగి నీటి సరఫరా ప్రారంభమైంది.బోరింగ్ పనిచేయకపోవడంతో రెండో వార్డు కాలనీవాసులు కొంతకాలంగా తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న సర్పంచ్, ఉప సర్పంచ్ వెంటనే స్పందించి మరమ్మతులు చేయించారు. పనులు పూర్తికావడంతో బోరింగ్ ద్వారా నీరు అందుబాటులోకి రావడంతో కాలనీవాసులకు తాగునీటి కష్టాలు తాత్కాలికంగా తొలగిపోయాయి.ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్యల పరిష్కా రానికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. పరిశుభ్రతతో పాటు మౌలిక




సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొ న్నారు. బోరింగ్‌ను పునరుద్ధరించడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంద్రవెల్లి సమావేశాన్ని విజయవంతం చేయాలి

**: సేడ్మాకి తుకారాం**

**కేరమేరి ఆగస్టు 14 ప్రజా జ్యోతి** ఆదివాసీ హక్కుల సాధన కోసం ఈ నెల 17న ఇంద్రవెల్లి పోరుగడ్డలో నిర్వహించనున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆదివాసీ విద్యార్థి సంఘం సమావేశాన్ని విజయవంతం చేయాలని కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సేడ్మాకి తుకారాం పిలుపునిచ్చారు. శుక్రవారం కేరమేరి మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీ యువత, విద్యార్థులు, విద్యార్థి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. కుమురం భీమ్, బీర్సా ముండా స్ఫూర్తితో ఆదివాసీ యువత హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానంగా జీవో నంబర్ 3ను పునరుద్ధరించడం, ఆదివాసులకు ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ నిర్వహించడం, కుమురం భీమ్ పేరుతో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం వంటి అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. అలాగే ఆదివాసీ విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న ఇతర సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. ఆదివాసీ యువత భవిష్యత్తు కోసం హక్కుల సాధన ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు



కావాలని తుకారాం కోరారు. ఈ సమావేశం ద్వారా భవిష్యత్తు ఉద్యమాలకు స్పష్టమైన కార్యాచరణ రూపొందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు పంద్రం యశ్వంత్‌రావు, తుడుం దెబ్బ మండల ప్రధాన కార్యదర్శి ఆత్రం భీమ్‌రావు, నాయకులు కొట్నాక సాకారం, కినక సాకారం, విద్యార్థి నాయకులు పెందోర్ శ్రీనివాస్, ఆత్రం రాంచందర్, కుర్సెంగా బాధిరావు, ఆత్రం జతిన్, పెందోర్ రాంశావు తదితరులు పాల్గొన్నారు.తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లాకు చెందిన పలువురు ముఖ్య టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ మండల ఫోరం అధ్యక్షుడిగా చిట్ల నారాయణ

### ఉప సర్పంచులు, వార్డు సభ్యుల హక్కుల సాధనకు కృషి




**ఆసిఫాబాద్ ఆగస్టు 14 ప్రజా జ్యోతి** ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ఫోరం ఆసిఫాబాద్ మండల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బోట్ల కార్తీక్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు దీపక్ ముండే ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా చిట్ల నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కార్యనిర్వాహక అధ్యక్షుడిగా చందన్‌ఖేడే సంతోష్, ఉపాధ్యక్షులుగా పుదరి జ్యోతి, గజ్జల భీమన్న, కార్యదర్శిగా కొట్రంగి పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా మరిశెట్టి ప్రేమ్‌సాగర్, కోశాధికారిగా భీమంకర్ పశర్మ, అధికార ప్రతినిధిగా మామిడి లక్ష్మి ఎన్నికయ్యారు. కార్యనిర్వాహక సభ్యులుగా అత్రం అనిల్‌కుమార్, అడే మల్లేష్, గేడెకర్ విలాస్, కట్లే సీతారాం ఎంపికయ్యారు.కార్యక్రమానికి వార్డు సభ్యుల జిల్లా కన్వీనర్ గులాం జావిద్ ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించారు. గ్రామాల్లోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ఉప సర్పంచులు, వార్డు సభ్యులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.నూతన కమిటీ ఉప సర్పంచులు, వార్డు సభ్యుల సమస్యల పరిష్కారంతో పాటు వారి హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు దీపక్ ముండే కోరారు. కార్యక్రమంలో పలువురు ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సర్పంచ్, ఉప సర్పంచ్

**కేరమేరి ఆగష్టు 14 ప్రజా జ్యోతి** కేరమేరి మండలంలోని స్వాంగి గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా సంక్షేమం, గ్రామ అభివృద్ధికి సర్పంచ్ కె. విమలబాయి, ఉప సర్పంచ్ సీడం హిరు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని గ్రామస్థులు తెలిపారు.గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు పేద, నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.ప్రజలకు తాగునీరు, పారిశుధ్యం, వీధుల పరిశుభ్రత, విద్యుత్, రహదారులు తదితర మౌలిక సదుపాయాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని గ్రామస్థులు పేర్కొన్నారు. గ్రామంలో పారిశుధ్య నిర్వహణ మెరుగుపరచడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.అలాగే పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ అర్హులు దరఖాస్తు చేసుకునేలా సహకరిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు సర్పంచ్, ఉప సర్పంచ్ కృషి చేస్తున్నారని గ్రామస్థులు అభినందించారు.గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని సర్పంచ్ కె. విమలబాయి, ఉప సర్పంచ్ సీడం హిరు తెలిపారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని, ప్రజల సహకారంతో స్వాంగి గ్రామపంచాయతీని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని వారు పేర్కొన్నారు.

## పి ఆర్ టి యు తోనే ఉపాధ్యాయుల సమస్యలకి పరిష్కారం

**జైనథ్ లో పిఆర్టియు మండల శాఖ ఏకగ్రీవంగా ఎన్నిక**



**అదిలాబాద్ టౌన్,ఆగస్టు 14 ( ప్రజా జ్యోతి )** పి.ఆర్.టి.యు టి.ఎస్ జైనథ్ మండల శాఖ సర్వసభ్య సమావేశన్ని శుక్రవారం స్థానిక ప్రాథమిక పాఠశాల జైనథ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ స్వామి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి వెంటనే ప్రకటించాలని, సెప్టెంబర్ 1న హైదరాబాదులో నిర్వహించే ధర్నాకు పెద్ద మొత్తంలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. తరువాత 2026-28 సంవత్సరపూ నూతన కార్యవర్గాని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చిలుకూరి బాపురావు ,ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ అసోసియేట్ అధ్యక్షులుగా యం.ఇస్తారి, మహిళా అసోసియేట్ అధ్యక్షులు గా సుజాత ,ఉపాధ్యక్షులుగా అనిల్ మహిళా ఉపాధ్యక్షులుగా అరుణకుమారి కార్యదర్శులుగా కైలాస్,అన్వేష్ మహిళా కార్యదర్శులు గా సరిత, వందన గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారికి పిఆర్టియు శాఖ తరపున సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# హల్ద్వానీ ఘటనకు నిరసన గా ఆదిలాబాద్‌లో కాంగ్రెస్ పాదయాత్ర, సత్యాగ్రహం



**డీసీసీ అధ్యక్షులు నరేష్ జా దవ్ జిల్లా కాంగ్రెస్ శ్రేణుల తో కలిసి పాల్గొన్న మార్కె ట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 14, (ప్రజా జ్యోతి )** ఉత్తరాఖండ్ హల్ద్వానీలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్య క్షులు మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో నిర్వహించిన ర్యాలీ ప్రదేశాన్ని గంగాజలం తో "శుద్ధీకరణ" పేరుతో అపవిత్రం చేయడాన్ని నిరసి స్తూ ఏఐసీసీ, టీపీసీసీ ఆదే శాల మేరకు ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం పాదయాత్ర, అంబేద్కర్ విగ్రహం వద్ద సత్యాగ్రహ కార్యక్రమం నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్య క్షులు డా. నరేష్ జాదవ్ నాయత్వంలో గాంధీ పార్క్ ప క్కన నూతనంగా ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వరకు కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతి నిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాదయాత్రగా తరలి వెళ్లారు. అనంతరం అంబేద్కర్ చౌక్ వద్ద సత్యాగ్రహ కార్యక్రమం నిర్వహించి హల్ద్వానీ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే వేదికపై ఉండటం వల్ల ఆ ప్రదేశం "అపవిత్రం" అయిందంటూ శుద్ధీకరణ పేరు తో హిందూ అతివాదసం ఘాలు కార్యక్రమం నిర్వహించడం అత్యంత అవమానకరమైన, వివక్షాపూ రిత చర్య అని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత ఇలాంటి సంఘటనలు అలవాటుగా మారిపోయాయని, బిజె పి ప్రేరిత హిందూ అతివాద సంఘాలు మల్లికార్జున కర్గే దళిత నాయకుడు అవడంతో ఆయన సభ నిర్వహించి న ప్రాంతాన్ని శుద్ధి చేశారని, ఇది బిజెపికి దళితుల పట్ల ఉన్న ఆలోచన విధానానికి అద్దం పడుతుందని అన్నారు.ఇటువంటి ఘటనలు సమాజంలో విభజనను పెంచ డంతో పాటు రాజ్యాంగం కల్పించిన సమానత్వం, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం, మానవత్వ విలువలను అవమానించడమేనని పేర్కొన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం మార్గంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ మ ల్లెపూల నరసయ్య, ఆదిలా బాద్ మార్కెట్ కమిటీ చైర్మ న్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, మాజీ డిసిసి సాజిద్ ఖాన్, బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మ ల్లెపూల సత్యనారాయణ, ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమరం సత్యవతి కోటేష్, మాజీ డిసిసిబి చైర్మ న్ అడ్డి భోజ రెడ్డి, మాజీ జ డ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖి జార్ పాషా, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు పర మేశ్వర్, ఓబీసీ విభాగం అధ్యక్షులు అంబకంటి అశోక్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మోతి రాము, ఐఎన్ టి యుసి జిల్లా అధ్యక్షులు ము నిగేలా నర్సింగ్, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ మంగే ష్ దేవతడే, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కోశాధికారి హిమాభిషేక్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసుల చంటి, జిల్లా కాంగ్రెస్ జన రల్ సెక్రటరీలు మల్యాల కరుణాకర్, బండి దేవదాస్ చారి, అత్తర్ అలీ, లక్ష్మారెడ్డి, జాదవ్ వసంత్, ధర్మపురి చంద్రశేఖర్, జిల్లా కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ మేక ల జితేందర్, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీలు ఇమ్రాన్ బేగ్, మందాకిని, కాడే సంతోష్, సిరాజుద్దీన్, మాజీ పట్టణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్, మాజీ బోథ్ బ్లాక్ కాంగ్రెస్ అ ధ్యక్షులు ప్రఫుల్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కాంబ్లె శివాజీ, ఎస్సీ సెల్ ఆ దిలాబాద్ పట్టణ అధ్యక్షుడు చంద్రాల రాహుల్, ఎస్సీ సెల్ నార్నూరు మండల అధ్యక్షులు దశరథ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు విట్టల్, ఆదిలాబాద్ పట్టణ మున్సి పల్ కౌన్సిలర్ అన్నపూర్ణ, మావల మండల అధ్యక్షులు సురేష్, గుడిహత్నూర్ మండల అధ్యక్షులు తొడసం దౌలత్‌రావు, నేరేడిగొండ మండల అధ్యక్షులు రాజు రెడ్డి, సోనాల మండల అధ్యక్షుడు పోతన్న, ఆదిలాబాద్ రూరల్ మండలా ధ్యక్షులు వెంకట్, తాంసి మండల అధ్యక్షులు సంతోష్, తలమడుగు మండల అధ్యక్షులు ప్రతాప్, ఇచ్చోడ మండల అధ్యక్షులు నారాయణ రెడ్డి, సత్నాల కాంగ్రెస్ మండల అధ్యక్షులు కినక బాపురావు, బోథ్ మండల అధ్యక్షులు మెరుగు బోజన్న,జుంగాల భోజన్న, ముస్తఫా, దుబాయ్ సంజయ్, ఎల్టీ భోజ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోనాల వైన్ షాపులో చోరీకి పాల్పడిన నిందితుల అరెస్ట్

**-బోథ్ సీఐ డి. గురుస్వామి**



సోనాల, ఆగస్టు 14 ( ప్రజాజ్యోతి ): బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పొచ్చెర ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండ గా, అనుమానాస్పదంగా బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా, వైన్ షాపు చోరీ కేసు వెలుగులోకి వచ్చింది.నాందేడ్ జిల్లా ఉమ్రి ప్రాంతానికి చెందిన శంకర్ మెరీబా నవేమార్ (35) ను విచారించగా, మహమూద్ అనే మరో వ్యక్తితో కలిసి సోనాల గ్రామంలోని వైన్ షాపులో చోరీకి పాల్పడినట్లు అంగీకరించాడు. ఐరన్ రాడ్‌తో వైన్ షాపు షట్టర్‌ను పగులగొట్టి లోపలికి ప్రవేశించి మద్యం సీసాలు, రూ.2,500 నగదు, చోరీ చేసినట్లు వెల్లడించాడు .అలాగే చోరీకి ముందు సోనాల ప్రాంతంలో ఒక బైక్‌ను దొంగిలించి, అదే బైక్‌పై వైన్ షాపు వద్దకు వెళ్లి చోరీకి పాల్పడినట్లు నిందితుడు తెలిపాడు.నిందితుడి వద్ద నుంచి దొంగిలించిన వాహనం 3 మద్యం సీసాలు, రూ.400 నగదు, మొబైల్ ఫోన్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో నిందితుడు మహ మూద్ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.బోథ్ ఎస్ఐ వి. పురుషోత్తం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి, కేసును ఛేదించారు నిందితుడిని పట్టుకోవడం లో చాకచక్యంగా వ్యవహరించిన హెడ్ కానిస్టేబుల్ హపీజ్, కానిస్టేబుల్ శ్రీకాంత్ ని అభినందించారు.

# వైద్య కళాశాల పనులపై పర్యవేక్షణ కరువు!

## కాంట్రాక్టర్ రాక.. సూపర్‌వైజర్ ఇష్టారాజ్యం

## అంకుశాపూర్ సర్పంచ్ టేకం గంగారం ఆవేదన

**ఆసిఫాబాద్, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి సమీపంలోని అంకుశాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న వైద్య కళాశాల నిర్మాణ పనులపై సరైన పర్యవేక్షణ లేకపోవడంపై గ్రామ సర్పంచ్, ఆసిఫాబాద్ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు టేకం గంగారం ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలతో చేపడుతున్న ప్రతిష్ఠాత్మక నిర్మాణ పనులను కాంట్రాక్టర్ స్వయంగా పరిశీలించకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. నిర్మాణ పనులు కొనసాగుతున్నప్పటికీ కాంట్రాక్టర్ తరచూ పనుల ప్రదేశానికి రావడం లేదని గంగారం తెలిపారు. కాంట్రాక్టర్ అందుబాటులో లేకపోవడంతో అక్కడి సూపర్‌వైజర్ తన ఇష్టానుసారంగా పనులను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. నిర్మాణ పనులకు సంబంధించి సమస్యలు తలెత్తినప్పుడు కాంట్రాక్టర్‌తో మాట్లాడి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని, అయితే సూపర్ వైజర్ కాంట్రాక్టర్ మొబైల్ నంబర్ ఇవ్వడం లేదని తెలిపారు.

### కాంట్రాక్టర్ స్వయంగా రావాలి

వైద్య కళాశాల భవిష్యత్‌లో వేలాది మంది ప్రజలకు వైద్య సేవలు అందించే కీలకమైన ప్రాజెక్టు అని గంగారం పేర్కొన్నారు. ఇలాంటి ప్రతిష్ఠాత్మక నిర్మాణంలో నిర్లక్ష్యానికి తావులేకుండా నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కోరారు. కాంట్రాక్టర్ స్వయంగా నిర్మాణ ప్రదేశానికి వచ్చి పనుల పురోగతిని పరిశీలించడంతో పాటు సూపర్‌వైజర్ పనితీరును సమీక్షించాలని డిమాండ్ చేశారు. గ్రామ ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులకు నిర్మాణ పనులకు సంబంధించి ఏవైనా సందేహాలు లేదా సమస్యలు తలెత్తితే వాటిని కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉండాలని అన్నారు. కాంట్రాక్టర్ అందుబాటులో లేకపోవడంతో సమస్యలను ఎవరికి తెలియజేయాలో తెలియని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.



### అధికారుల పర్యవేక్షణ తప్పనిసరి

నిర్మాణ పనులను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని గంగారం కోరారు. పనుల్లో ఉపయోగిస్తున్న నిర్మాణ సామగ్రి నాణ్యత, పనుల పురోగతి, నిబంధనల అమలు తదితర అంశాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్టర్, సూపర్‌వైజర్‌ల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వైద్య కళాశాల నిర్మాణం పూర్తయితే అంకుశాపూర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. అందువల్ల పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నిర్మాణంలో ఏవైనా లోపాలు ఉంటే ప్రారంభ దశలోనే గుర్తించి సరిదిద్దాలని సూచించారు.

### సమస్యను వెంటనే పరిష్కరించాలి

కాంట్రాక్టర్ వెంటనే నిర్మాణ ప్రదేశానికి వచ్చి పనుల పరిస్థితిని పరిశీలించి, సూపర్‌వైజర్‌తో మాట్లాడి పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని టేకం గంగారం కోరారు. సంబంధిత అధికారులు కూడా స్పందించి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి స్థానికంగా ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఉపయోగపడే వైద్య కళాశాల నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగడంతో పాటు పనుల్లో పారదర్శకత, నాణ్యత ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# భూసేకరణ, సర్వే ప్రక్రియపై అపోహలు వీడాలి

## నూతన మ్యాప్ ఆధారంగానే సర్వేలు

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 14, (ప్రజా జ్యోతి )** భూసేకరణ, సర్వే ప్రక్రియపై ప్రజల్లో ఎలాంటిఅపోహలు, సందేహాలకు తావులేకుండా అన్ని శాఖల అధికారులుపా రదర్శకంగా వ్యవహరించా లని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎ ఎఐ), రక్షణ శాఖ సంయు క్తంగా ఆమోదించిన నూతన మ్యాప్ ఆధారంగా నేసర్వేలు, భూసేకరణ, అభివృద్ధి పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. గురువారం కలెక్ట రే ట్ లోని తన ఛాంబర్‌లో వి విధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమా వేశంలో కలెక్టర్ మాట్లాడు తూ, గతంలో రూపొందించి న మ్యాప్ కేవలం టేబుల్ టాప్ వ్యాయామం ద్వారా సిద్ధమైందేనని, ఆ ప్రక్రియ లో ఎయిర్‌పోర్ట్ అథారిటీ అధికారుల ప్రత్యక్ష భాగస్వా మ్యం లేనందున ప్రస్తుతం దానికి పరిపాలనా పరంగా ఎలాంటి ప్రాధాన్యం లేద న్నారు. ఎయిర్‌పోర్ట్ అథారి టీ, రక్షణ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పలుమార్లు పరిశీలించి ఆమోదించిన నూ తన మ్యాప్‌కే అధికారిక గుర్తింపు ఉందని తెలిపారు. ఎ యిర్‌పోర్ట్ నిర్మాణం కోసం కే టాయించాల్సిన 2,009 ఎక రాల భూసేకరణను రాబో యే మూడు నెలల్లో పూర్తి చేసి భూమిని అప్పగించేలా అధికారులు కార్యాచరణ వే గవంతం చేయాలని ఆదేశం చారు. రోడ్ల మళ్లింపు, వి ద్యుత్ లైన్ల తొలగింపు, సా గునీటి కాలువల మార్పు వంటి పనులకు సంబంధించి మున్సిపల్, ట్రాన్స్‌కో, ఆర్ అండ్‌బీ, పంచాయ తీరాజ్, ఇరిగేషన్ శాఖలకు అవసరమైన పరిపాలనా అనుమతులు జారీ అయ్యా యని తెలిపారు. ప్రతి శాఖ నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేసేలా సమన్వయం తో పనిచేయాలని సూచిం చారు. ప్రజలు, ప్రజా ప్రతి నిధుల సందేహాలను అధి కారులు పూర్తి వివరాలు తె లియజేసి అపోహలను నివృత్తి చేయాలని, అన్ని శా ఖలు ఒకే విధమైన స్పష్టమై న సమాచారాన్ని అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలె క్టర్లు ఆర్.ఎస్. చిత్రు, రాజే శ్వర్, ఆర్డీఓ జగదీశ్వర్ రా వు, డిప్యూటీ కలెక్టర్ వంశీ కృష్ణ, రెవెన్యూ, సర్వే, ఆర్ అండ్‌బీ, మున్సిపాలిటీ, ఆర్ డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీకి ఘన స్వాగతం



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 14,( ప్రజా జ్యోతి )** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు జిల్లా కేంద్రా నికి విచ్చేసిన రాష్ట్ర ప్రభు త్వ సలహాదారు మహమ్మ ద్ షబ్బీర్ అలీకి జిల్లా యం త్రాంగం ఘన స్వాగతం పలి కింది. శుక్రవారం సాయంత్రం స్థానిక పెన్‌గంగా గెస్ట్‌హౌస్ కు చేరుకున్న రాష్ట్ర ప్రభు త్వ సలహాదారుకు జిల్లా క లెక్టర్ రాజర్షి షా, జిల్లా పో లీసు సూపరింటెండెంట్ అఖిల్ మహాజన్ పూల మొ క్కలను అందించి ఆత్మీయంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయనతో జిల్లా అధికారులు మర్యాద పూర్వకంగా సమావేశమై స్వా తంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లు, కార్యక్రమాలపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనం గా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వ ర్, వివిధ శాఖల అధికారు లు, ప్రజాప్రతినిధులు, నా యకులు తదితరులు పాల్గొ న్నారు.

## మహిళా మత్స్యకారుల భవనాన్ని ప్రారంభించిన నిర్మల్ ఎమ్మెల్యే





**సోన్, ఆగష్టు 14(ప్రజా జ్యోతి):**సోన్ మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ నిధులు (ఏం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్) రూ. 10 లక్షలతో నూతనంగా నిర్మించిన మహిళా మత్స్యకారుల భవనాన్ని (మహిళ ల జీవనోపాధి – ఆర్థిక సాధికారత కేంద్రం) ను ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శుక్రవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మత్స్యకార మహిళల సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. మత్స్య పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్న మహిళలకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, మత్స్యకారుల సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ భవన నిర్మాణం ద్వారా మహిళా మత్స్యకారులకు శిక్షణ, సమావేశాలు మరియు మత్స్య ఉత్పత్తుల నిల్వకు అనుకూలంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘ సభ్యులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో సోమవారం నుంచి ప్రతిష్టాత్మకంగా "మండల ప్ర జావాణిలి" ప్రారంభం

ప్రజల సమస్యల పరిష్కార మే లక్ష్యం

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 14, (ప్రజా జ్యోతి )** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా చేపట్టిన "మండల ప్ర జావాణి" కార్యక్రమాన్ని ఈ నెల 17వ తేదీ (సోమవా రం) నుంచి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో పకడ్బం దీగా నిర్వహించనున్నట్లు జి ల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్ర కటనలో తెలిపారు. ప్రజల సమస్యలను మండల స్థా యిలోనే స్వీకరించి, సత్వర పరిష్కారం అందించేందుకు ఈ కార్యక్రమం దోహా దపడు తుందని ఆయన పేర్కొన్నా రు. మండల ప్రజావాణి ని ర్వహణకు సంబంధించిమం డల పరిషత్ అభివృద్ధి అధి కారులు (ఎంపీడీవోలు) నోడల్ అధికారులుగా వ్యవ హరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవస రమైన అన్ని ఏర్పాట్లు పూర్త య్యాయని చెప్పారు.ఇప్ప టికే ఎంపీడీవోలు, కలెక్టరేట్‌కు చెందిన సంబంధిత సెక్షన్ సూపరిం టెండెంట్లకు ప్రత్యేక ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించి, కార్యక్రమ నిర్వహణ విధానంపై అవగాహన కల్పించినట్లు తెలి పారు. ప్రజావాణి కార్యక్ర మంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేలా ప్ర చార కార్యక్రమాలు చేపట్టా లని అధికారులను ఆదేశిం చారు. ప్రతి అర్జుదికి ఈ కార్యక్రమం గురించి సమాచారం చేరేలా చర్యలు తీసుకో వాలని సూచించారు. ము ఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తు న్నందున, అధికారులు సమ న్వయంతో పనిచేసి మండల ప్రజావాణిని విజయవం తం చేయాలని ఆయన సూ చించారు.

# బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో కాగడా ర్యాలీ





**ఖానాపూర్ ఆగస్టు 14( ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో అఖండ భారత్ సంకల్ప్ దివస్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో పట్నంలో శుక్రవారం రాత్రి కాకడ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా దేశ సమైక్యత, జాతీయ భావన భారతీయ సంస్కృతి పరిరక్షణకు సంబంధించిన నినాదాలు చేశారు. బజరంగ్ దళ్ నాయకులు మాట్లాడుతూ, చారిత్రకంగా భారతీయ నాగరికతతో అనుబంధం కలిగిన ప్రాంతాలైన ఆఫ్ఘనిస్తాన్, పాకిస్థాన్, నేపాల్, భూటాన్, మయన్మార్ తదితర ప్రాంతాలను కలుపుకొని అఖండ భారత్ అనే భావనకు భారతీయ చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. విభజనల కారణంగా భారత భూభాగం కోల్పోయిందనే భావనను వ్యక్తం చేస్తూ, అఖండ భారత్ సాధన కోసం ప్రజాస్వామ్య, రాజ్యాంగబద్ధమైన మార్గాల్లో ప్రజల్లో జాతీయ చైతన్యం కల్పించేందుకు బజరంగ్ దళ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.యువతలో దేశభక్తి, జాతీయ ఐక్యత మరియు భారతీయ సంస్కృతి పట్ల గౌరవాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. భారతదేశం చారిత్రక వారసత్వాన్ని భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాశ వేణి ప్రణయ్, ఆసమ్ ఉదయ్, జోగు లోకేష్, తంగిళ్లపల్లి రాజశేఖర్, పిచరా రామ్ చందర్ సందుపట్ల శ్రవణ్, పుప్పాల ఉపేందర్, ఆడిదల శరత్, బక్క శెట్టి కార్తీక్, ఎడ్ల సాయి, సందీప్, రంజిత్, బొంతల శ్రీకాంత్,బక్కశెట్టి వెంకట రాములు అడిదల మహేష్, గౌతం, రాజ్‌కుమార్, చరణ్, నాగేష్, బన్నీ, అరవింద్, బబు, విన్నీ, బంటు తదితరులు పాల్గొన్నారు., బజరంగ్ దళ్ కార్యకర్తలు, హిందూ సమాజ ప్రతినిధులు, యువత దేశ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతోనే రైతులకు దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 14, (ప్రజా జ్యోతి )** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలంటే రైతు లు సాంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటల సా గుపై దృష్టి సారించాలని జి ల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శుక్రవారం ఇంద్ర వెల్లి మండలం శంకర్‌గూడ గ్రామంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు నిర్వహిం చిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ఏపీఓ మంద మకరంద్‌తో కలిసి గ్రామంలో స్వయంగా ఆయిల్ పామ్ మొక్కలను నాటి రైతులను ప్రోత్సహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లా డుతూ, ఒకసారి ఆయిల్ పామ్ తోటను ఏర్పాటు చేస్తే సుమారు 25 నుంచి 30 సంవత్సరాల పాటు స్థిరమైన ఆదాయం పొందే అవకా శం ఉంటుందని తెలిపారు. ఈ పంట ద్వారా రైతులు దీ ర్ఘకాలిక ఆర్థిక భద్రతను సాధించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న మొ క్కలు, డ్రిప్ ఇరిగేషన్ సబ్సి డీ, ఇతర ప్రోత్సాహక పథ కాలను సద్వినియోగం చేసు కుని అధిక లాభాలు పొందాలని రైతులకు సూ చించారు. ఐటీడీఏ ఏపీఓ మంద మకరంద్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంద న్నారు. ఐటీడీఏ ఆధ్వర్యం లో ఆయిల్ పామ్ సాగుకు అవసరమైన మొక్కలు, సాంకేతిక పరిజ్ఞానం అందించడం తో పాటు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. నీటి వసతి ఉన్న రైతులు ఆయి ల్ పామ్ సాగును విస్తృ తంగా చేపట్టి ఆదాయాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసా య అధికారి రవీందర్ సింగ్, జిల్లా ఉద్యాన అధికారి సందీప్ కుమార్, స్థానిక సర్పంచ్, వ్యవసాయ, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# వెల్మల్ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో ఘనంగా ఆండాళ్ తిరునక్షత్రం

**ఖానాపూర్ ఆగస్టు 14( ప్రజా జ్యోతి )** అపారమైన భక్తి భావనలతో భగవంతుని పరిణయ మాడిన మహా భక్తురాలు ఆండాళ్ తిరునక్షత్ర (గోదాదేవి పుట్టినరోజు ) నిర్మల్ జిల్లా వెల్మల్ గ్రామంలోని లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో శుక్రవారం ఆలయ అర్చకులు మంత్ర రాజ్యం వెంకట రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు తో పాటు అభిషేకాలు నిర్వహించి ఆధ్యాత్మిక చింతనలో నేరుగా భగవంతుని ప్రసన్నం చేసుకున్న ఆండాలు వృత్తాంతాన్ని పాల్గొన్న భక్తులకు తెలిపి తీర్థప్రసాదాలు బహుకరించిఆండాళ్ కరుణాకటాక్షాలు కలగాలని ముత్తయిదువు ఆడపడుచులకు మంగళ శాసనాలను అందించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతోపాటు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో సదుపాయాలను ఏర్పాటు చేశారు



# సన్‌రైజ్ విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రవే శ పరీక్షల్లో 51 మంది విద్యా ర్థులకు అద్భుత విజయాలు**

**ఘనంగా విద్యార్థులు, తల్లి దండ్రులను సత్కరించిన కలెక్టర్**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 14, (ప్రజా జ్యోతి )**జాతీయ, రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విశిష్టర్యాం కులు సాధించిన ఆదిలాబా ద్ జిల్లాకు చెందిన సన్‌రైజ్ ఎడ్యుకేషనల్ హబ్ విద్యా ర్థులను జిల్లా కలెక్టర్ రాజర్షిషా శుక్రవారం ఘనంగా అభినందించారు. విద్యార్థుల విజయాలు జిల్లాకు గర్వకా రణమని, వారి కృషి, తల్లి దండ్రుల ప్రోత్సాహం, ఉపా ధ్యాయుల అంకితభావానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు.శుక్రవారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ విద్యార్థులు, వారి తల్లిదం డ్రులను ఆత్మీయంగా ఆహ్వానించి శాలువాలతో సత్క రించారు. జ్ఞాపికలను అంద జేసి అభినందనలు తెలియజేస్తూ వారి భవిష్యత్ విద్యా భ్యాసానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్య అనేది వ్యక్తిగత అభివృద్ధికే కాకుండా సమాజ నిర్మాణా నికి బలమైన పునాదిగాని లుస్తుందన్నారు. జాతీయ స్థాయిలో పోటీ పరీక్షల్లో వి జయం సాధించడం గొప్ప విషయమని, అలాంటి విజ యాలను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేలా వి ద్యార్థులు నిరంతరం శ్రమించాలని సూచించారు.సన్ రైజ్ ఎడ్యుకేష నల్ హబ్‌కు చెందిన విద్యార్థులు నీట్, ఐఐటీ (జెఈఈ), సీ యూ ఈ టీ, ఐ ఐ ఎస్ ఈ ఆర్, ఈ ఏ పీ సె ట్ తదితర ప్ర వేశ పరీక్షల్లో విశేష ప్రతిభ క నబరిచి మొత్తం 51 మంది అత్యుత్తమ ర్యాంకులు సా ధించడం విశేషమని కలెక్టర్ కొనియాడారు. ఈ ఫలితా లు జిల్లా విద్యా రంగానికి మరింత గుర్తింపు తీసుకొ చ్చాయని అన్నారు. విద్యా ర్థులు విజయంతోనే ఆగిపో కుండా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని నిరంతర అ ధ్యాయనం కొనసాగించాల ని కలెక్టర్ సూచించారు. భ విష్యత్తులో డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, పరిపాల నా అధికారులు వంటి ఉన్నత స్థానాలను అధిరోహించి సమాజాభి వృద్ధికి తమ వంతు సేవలు అందించాలని ఆకాంక్షించారు. విజయం సాధించిన ప్రతి విద్యార్థిమ రెంతో మందికి స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంట ర్మీడియట్ విద్యాధికారి జా దవ్ గణేష్, సన్‌రైజ్ ఎడ్యు కేషనల్ హబ్ మేనేజింగ్ డై రెక్టర్లు, అకడమిక్ డైరెక్టర్లు, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొ న్నారు.

## వృద్ధాప్య బీడీ కార్మికులకు పెన్షన్లు అందించాలి



**సోనాల, ఆగష్టు 14 ( ప్రజాజ్యోతి ):**జీవితాంతం కష్టపడి ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పనిచేసిన వృద్ధాప్య బీడీ కార్మికులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, వారికి క్రమం తప్పకుండా పెన్షన్లు మంజూరు చేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... దశాబ్దాలు గా బీడీలు చుడుతూ పొగధూళితో ఊపిరితిత్తుల వ్యాధులు, ఇతర తీవ్ర ఆరోగ్య సమస్యల బారిన పడి వయోభారంతో ప్రస్తుతం ఏ పనీ చేయలేని స్థితిలో ఉన్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని. గతంలో ఇస్తామన్న పెన్షన్లు చాలామందికి అందడం లేదని, అర్హులైన వృద్ధాప్య కార్మికులందరినీ గుర్తించి ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పించాలని మండల అభివృద్ధి అధికారి రత్నాకర్ రావు ని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు ఇర్ల అభిలాష్, యాల్ల సుధీర్ రెడ్డి, తుల హరీష్, చిలుముల పంచాక్షరి పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల సమగ్రాభివృద్ధికి పెద్దపీట

**పిట్టబొంగారంలో పలు అభి వృద్ధి పనులకు శ్రీకారం**

**ఆరు సూత్రాల' ప్రణాళికతో గిరిజన గ్రామాల రూపురేఖ లు మారుస్తున్న జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 14, (ప్రజా జ్యోతి )** గిరిజన, ఏజెన్సీ ప్రాంతాల సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభు త్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి గిరిజన గ్రా మం మౌలిక సదుపాయా లు, నాణ్యమైన విద్య, మె రుగైన వైద్యం, వ్యవసాయా భివృద్ధి, మహిళా సాధికార తతో ఆదర్శ గ్రామంగా రూ పుదిద్దుకోవాలన్నదే లక్ష్యమ ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.శుక్రవారం ఇంద్ర వెల్లి మండలంలోని మారు మూల పిట్టబొంగారం గ్రా మంలో ఖానాపూర్ ఎమ్మె ల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఐటి డిఏ పి వో మంద మకరందు తో కలిసి జిల్లా కలెక్టర్ పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి కొత్త రూపు తీసుకొచ్చే పలు మౌలిక వసతులను ప్రజల కు అంకితం చేశారు. ప్రాథ మిక ఆరోగ్య కేంద్రానికి నూ తన ప్రహరీ గోడ, పర్ధాన్ క మ్యూనిటీ హాల్, నూతన గ్రామపంచాయతీ భవనం, నూతనంగా మంజూరైన ఇం దిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల ను ప్రారంభించారు.ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ, గిరిజన గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం ఐటీడీ ఏ, జిల్లా యంత్రాంగం సం యుక్తంగా 'ఆరు సూత్రాల అభివృద్ధి ప్రణాళిక'ను సమ ర్థవంతంగా అమలు చేస్తోం దన్నారు. గ్రామాల్లో ప్రతి కు టుంబం ప్రభుత్వ సంక్షేమ ఫ లాలు అందుకునేలా శాఖల మధ్య సమన్వయంతో పని చేస్తున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో మాతా-- శిశు మరణాలను పూర్తిగా నివారించడమే లక్ష్యంగా ప్ర త్యేక చర్యలు చేపడుతు న్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి గర్భిణి రిమ్స్ ఆసుపత్రిలో టిఫా స్కాన్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూ చించారు. ప్రతి గర్భిణిపై ఆ శా కార్యకర్తలు, వైద్య సిబ్బంది నిరంతర పర్యవేక్షణ కొన సాగించాలని ఆదేశించారు.గిరిజన విద్యార్థులు పోటీ ప్ర పంచంలో రాణించేలా ప్రభు త్వ పాఠశాలల్లో విద్యా ప్ర మాణాలను మరింత మెరు గుపరుస్తున్నామని తెలిపా రు. 1 నుంచి 5వ తరగతి వరకు ఎఫ్ ఎల్ ఎన్, 6 నుం చి 10వ తరగతి వరకు ఎల్ ఐ పి కార్యక్రమాలను సమ ర్థవంతంగా అమలు చేస్తు న్నామని చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో నెలకొనే సమస్యలను తక్షణమే పరి ష్కరించి మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పిస్తామ ని తెలిపారు. వ్యవసాయా న్ని లాభదాయకంగా మా ర్చేందుకు జలసిరి పథకం ద్వారా రైతులు తమ పొలా ల్లో వ్యవసాయ కుంటలు ఏర్పాటు చేసుకోవాలని క లెక్టర్ పిలుపునిచ్చారు. ఈ పథకం కింద రూ.90 వేల నుంచి రూ.1.30 లక్షల వర కు ఆర్థిక సహాయం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని తెలిపా రు. లావుని పట్టా భూముల కు సంబంధించిన బ్యాంకు రుణాల సమస్యలను ఎం ఆర్ వోల ద్వారా తక్షణమే పరిష్కరిస్తామని భరోసా ఇ చ్చారు.డ్వాక్రా మహిళలకు బ్యాంకు లింకేజీల ద్వారా స్వయం ఉపాధి అవకాశాల ను విస్తృతంగా కల్పిస్తున్నా మని తెలిపారు. అర్హులైన ప్ర తి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామ ని చెప్పారు. కొత్త పింఛన్ల కో సం ఈ నెల 31వ తేదీ వర కు దరఖాస్తులు స్వీకరిస్తున్న ట్లు వెల్లడించి అర్హులైన వా రు ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని సూచించా రు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, మారుమూల గిరిజన గ్రామా లకు, పట్టణాలకు ఏమాత్రం తీసిపోని విధంగా అన్ని మౌ లిక సదుపాయాలు కల్పించ డమే ప్రభుత్వ సంకల్పమ న్నారు. పిహెచ్‌సీ ప్రహరీ గోడతో ఆసుపత్రికి రక్షణ మె రుగుపడుతుందని, కమ్యూ నిటీ హాల్ గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇం దిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నా ణ్యతకు అత్యంత ప్రాధా న్యత ఇవ్వాలని అధికారు లకు సూచించారు.ఐటిడిఏ పిఓ మాట్లాడుతూ, గిరిజన ప్రజల సంక్షేమానికి ఐటీడీఏ ద్వారా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అ మలు చేస్తున్నామని వివ రించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్, సర్పం చ్ మాదవి ఇంద్రదేవ్, స్థానిక ప్రజాప్రతినిధులు, పంచా యతీ కార్యదర్శి వనిత, ఆ శా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి బొట్టు నీటిని ఒడిసి ప ట్టాలి

**జల సంరక్షణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 14, (ప్రజా జ్యోతి )** వర్షపు నీటిని సద్వినియో గం చేసుకొని భూగర్భ జలా ల మట్టాన్ని పెంచడం, రైతు లకు శాశ్వత నీటి వనరులు అందుబాటులోకి తీసుకురా వడం లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న జల సంరక్షణ పనులను జిల్లా కలెక్టర్ రా జర్షి షా శుక్రవారం ఇంద్రవెల్లి మండలంలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అ ధికారి మంద మకరందుతో కలిసి కేస్లాపూర్, పిట్టబొంగా రం గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న పనులను తనిఖీ చేశారు. కేస్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో రైతుల ప్రయోజనార్థం నిర్మిం చిన ఫార్మ్ పాండ్ (పంటకుం ట)ను పరిశీలించిన కలెక్టర్, నీటి నిల్వ సామర్థ్యం, నిర్మా ణ నాణ్యతపై అధికారుల తో సమీక్షించారు. అనంత రం పిట్టబొంగారం గ్రామంలో వర్షపు నీటి సంరక్షణ చర్య లు, బోర్‌వెల్ రీచార్జ్ స్ట్రక్చ ర్లు తదితర పనులను పరిశీ లించి, చేపట్టిన పనుల నా ణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన పనులను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "వర్షపు నీటి ని వృథా కాకుండా ఒడిసి పట్టాలని,ఫార్మ్ పాండ్లు, బో ర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు భూగర్భ జలాలను పెంచ డంలో కీలక పాత్ర పోషిస్తా యి అని తెలిపారు. ఎండి పోతున్న బోర్‌వెల్లకు పున ర్జీవం పోసి వ్యవసాయానికి శాశ్వత నీటి భద్రతను కల్పి స్తాయని అన్నారు.రైతులు ఆధునిక నీటి యాజమాన్య పద్ధతులను అనుసరించి త క్కువ నీటితో ఎక్కువ దిగు బడి సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించా రు. నీటి సంరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాము లు కావాలని పిలుపునిచ్చా రు.ఈ కార్యక్రమంలో డీ ఆర్ డీఓ రవీందర్ రాథోడ్, స్థాని క ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రైతు లు పాల్గొన్నారు.